రాష్ట్రమంతటా 45 రోజులపాటు జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-విజయనగరం: సెప్టెంబర్ 15 నుండి రాష్ట్రమంతటా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని 45 రోజుల పాటు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. ప్రతి ఇంటిని సందర్శించి 4 దశలలో ఈ కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. గ్రామాల్లో హెల్త్ కాంప్ లు నిర్వహించి అవసరమగు ఆరోగ్య పరీక్షలు చేయడం, మందులు అందించడం, కళ్ళజోళ్ళు ఇవ్వడం, ఆరోగ్య శ్రీ పై అవగాహన కలిగించడం పెద్ద ఎత్తున చేయాలన్నారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ లోని విసి హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఏపీఎస్ ఎంఐడిసి ఎం.డి మురళీధర్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.భాస్కర రావు, డిసిహెచ్ ఎస్ డా. నాగభూషణ రావు, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ అప్పల రాజు, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ రాజ్ కుమార్, డిఈఓ లింగేశ్వర్ రెడ్డి, డిఎల్డివో నిర్మలా దేవి, డిఐఓ, మున్సిపల్ కమిషనర్లు లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు త్వరితగతిన ఏర్పాట్లు

- వైద్యకళాశాల, హెలీప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించిన ఉపసభాపతి, జడ్పీ ఛైర్మన్
- అధికారులకు సూచనలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఈ నెల 15న విజయనగరం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పర్యటనకు త్వరితగతిన అన్ని ఏర్పాట్లు చేయాలని ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లా పరిషత్తు ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అధికారులకు ఆదేశించారు. బుధవారం జేఎన్‌టీయూ సమీపంలోని హెలీప్యాడ్ స్థలాన్ని, వైద్యకళాశాలలో పనులను వారు పరిశీలించారు. ఇప్పటి వరకూ చేసిన ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. హెలీప్యాడ్ ప్రదేశం నుంచి కళాశాలకు వచ్చే వరకూ ఏర్పాట్లు పక్కాగా చేయాలని సూచించారు. జిల్లా ప్రజల చిరకాల కోరికైన వైద్యకళాశాలను నెరవేర్చినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేసేలా వివిధ కార్యక్రమాలు రూపొందించాలని చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీవో సూర్యకళ, వైద్యకళాశాల ప్రిన్సిపాల్ పద్మలీల, ఇతర అధికారులు ఉన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేసేందుకు ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి అన్ని డివిజన్ల కార్పొరేటర్లు, జోనల్ ఇన్‌చార్జిలు, ముఖ్యనాయకులతో తన నివాసం వద్ద బుధవారం సమావేశమయ్యారు. నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఆ రోజున ముఖ్యమంత్రికి పెద్ద ఎత్తున కృతజ్ఞతలు తెలియజేద్దామని చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో ఏడుగురికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-గజపతినగరం: గజపతినగరం పోలీస్‌స్టేషన్ సమీపంలో బుధవారం తెల్లవారుజామున జరిగిన ఆటో లారీ ఢీకొన్న ఘటనలో ఏడుగురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. దత్తిరాజేరు మండలం పెద్దకాద గ్రామానికి చెందిన సుగుణ గౌరమ్మ, పరదేశి తిరుపతమ్మ, సింహాచలం కన్నబాబు, లక్ష్మీలు ఆటోలో కూరగాయలు తీసుకుని వస్తుండగా ఆటను లారీ ఢీ కొట్టింది. ఈ ఘటనలో గాయపడిన వారిలో నలుగురిని గజపతినగరం ప్రభుత్వ ఆసుపత్రికి, మరో ముగ్గురిని జిల్లా సర్వజన ఆసుపత్రికి తరలించారు . గజపతి ఎస్సై సిహెచ్ గంగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షపై సర్వే నిర్వహించాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై వాలంటీర్లు ఇంటింటా సర్వే ప్రారంభించాలని కమి షనర్ బాలాజీ ప్రసాద్ వెల్లడించారు. నెల్లిమర్ల నగరపంచాయతీ కార్యక్రమంలో ఆరోగ్య సురక్షపై బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్ లలో ఆరోగ్యశ్రీ యాప్ ను డౌన్లోడ్ చేయించాలని చెప్పారు. సర్వేలో వ్యాధి పుట్టుకతో వచ్చే లోపాలు, వైకల్యం అభివృద్ధి లోపాలను గుర్తించాలని సూచించారు. కార్యక్రమంలో మేనేజర్ విశ్వేరరావు, పరిపాలన కార్యదర్శులు, అంగన్‌వాడీలు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడుకు మంచి జరగాలంటూ బేబీ నాయన పూజలు

విశాలాంధ్ర-బొబ్బిలి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడుపై వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ముఖ్యమ ంత్రి జగన్మోహన్ రెడ్డి అక్రమ కేసులు పెట్టి రిమాండ్ కు తరలించిన సంఘటనపై మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు కు త్వరగా బెయిల్ మంజూరయ్యి తిరిగి ఆయురారోగ్యాలతో క్షేమం గా బయటకు రావాలని ఆకాంక్షిస్తూ బుధవారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఆర్ వి ఎస్ కే కే రంగారావు (బేబినాయన) ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో బొబ్బిలి రాజుల ఇలవేల్పువేణుగోపాలస్వామి వారి ఆలయంకు చేరుకొని చంద్రబాబు నాయుడు పేరుమీద అర్చన చేయించి తదుపరి ఆలయం వెలుపల 108 కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రేయింబవళ్లు వెలుగుతున్న వీధి దీపాలు..

విశాలాంధ్ర-మెరకముడిదాం: మెరకముడిదాం మండలం కొండ లావేరు పంచాయితీ మధుర గ్రామమైన బాడాంలో ఉన్న ఎస్సీ కాలనీలో ఎన్నో సంవత్సరాల నుండి నిత్యం విద్యుత్ దీపాలు రేయింబవళ్లు వెలుగుతూనే ఉంటాయి. దాంతోపాటు బాడాంకు రావలసిన హెచ్‌టి లైన్ పొలాల్లో చెరువుల్లో నుంచి హెచ్‌టి లైన్ రావడం వలన ఎప్పటికప్పుడు కంప్లైంట్‌లు ఉండడం వల్ల విద్యుత్ సరఫరా అంతరాయం జరుగుతుందని జగనన్న సురక్ష కార్యక్రమంలోనూ, గడపగడపకు వచ్చినప్పుడు అధికారుల దృష్టిలో పెట్టినప్పటికీ, ఇప్పటికి ఎటువంటి చర్యలు తీసుకుపోవడం గమనార్హం. దీనికి తోడుగా ఎంపీపీ ఎస్ స్కూల్లో వేస్ట్ గా వేసిన కరెంటు స్థంభం లైన్ తీయమని ఇంతకు ముందున్న కలెక్టర్ చెప్పినప్పటికీ కూడా స్తంభాన్ని తీయడం లేదు ఇప్పటికైనా ఉన్నత అధికారులు తగు చర్యలు తీసుకుంటారని గ్రామస్తులు కోరుతున్నారు.

అర్హులందరికీ సామాజిక పింఛన్లు

విశాలాంధ్ర-గుర్ల: అర్హులందరికీ సామాజిక పింఛన్లు అందజేస్తున్నట్లు ఎంపీపీ ప్రతినిధి పొట్నూరు సన్యాసి నాయుడు తెలిపారు మండలంలో పాలవలసలో నూతనంగా మంజూరైన వైయస్సార్ సామాజిక పింఛన్లు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలకు, పార్టీలుకు సంబంధం లేకుండా సంక్షేమ పథకాలు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమం లో సచివాలయం కన్వీనర్ బుర్లె శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ వల్లూరు రాము, గ్రామ పెద్దలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

సీతం అధ్యాపకుడు ఎస్.ప్రశాంత్ కు లెఫ్టినెంట్ హోదా

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన అధ్యాపకుడు ఎన్.ప్రశాంత్,28 టి.ఆర్., ఎన్.సి. సి.విశాఖపట్నం తరపున, ఎన్.సి.సి ఆఫీసర్ ట్రైనింగ్ అకాడమీ, కాంప్టి,మధ్యప్రదేశ్ లోమూడు నెలలపాటు శిక్షణను పూర్తిచేసుకుని లెఫ్టినెంట్ హోదాను సాధించినందుకు కళాశాల యాజమాన్యం సత్కరించింది. ఈ సందర్భంగా లెఫ్టినెంట్ హోదా సాధించినందుకు తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి.శశిభూషణరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి, లెఫ్టినెంట్ మజ్జి.వరలక్ష్మి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ దామోదర్ నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్ వెంకటలక్ష్మి, సిఎస్ఓ సత్యనారాయణ పాల్గొన్నారు.

మీ ఎమ్మెల్యేల అవినీతిపై దృష్టి సారించండి

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ సీఎంకు హితవు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: మా అధినేత నారా చంద్రబాబు నాయుడుపై కక్ష సాధింపు మాని మీ ఎమ్మెల్యేల అవినీతిపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టి సారించాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ హితవుపలికారు. టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ పార్టీ బుధవారం ఎస్.కోట ఆకుల డిపో వద్ద నియోజకవర్గ నాయకులు, మహిళలు, నాయకులతో కలిసి గొంప క్రిష్ణ రిలే నిరాహారదీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిష్ణ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అరెస్టుతో జగన్ అన్ని హద్దులు దాటేశారు. ఫ్యాక్షనిస్టు పాలన సాగిస్తున్న జగన్ ప్రభుత్వ బూటకపు కేసులకు భయపడేది లేదన్నారు. జగన్ అరాచకాలపై పోరాటం ఆపేది లేదని హెచ్చరించారు. నేరస్థుడి పాలనలో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు ఏమవుతుందో అని ప్రజలంతా ఆందోళనలో ఉన్నారన్నారు. పరిపాలన చేతకాని వాడు సీట్లో కూర్చుంటే ఏ విధంగా ఉంటుం దో ప్రజానీకానికి జగన్ పూర్తిస్థాయి లో తెలియజేశారని విమర్శించారు. చంద్రబాబు తప్పు చేశారంటే రాష్ట్ర ప్రజలతో పాటు దేశం కూడా నమ్మడం లేదన్నారు. చంద్ర బాబు కోసం త్యాగాలకు సిద్ధపడాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. ఈ రిలే నిరాహారదీక్షలో లగుడు రవి కుమార్, గొంప వెంకటరావు, గొరపల్లి రాము, రాయవరపు చంద్రశేఖర్, రెడ్డి పైడి బాబు, బండారు పెదబాబు, గుమ్మడి భారతి, జుత్తాడ రామసత్యం, లెంక శ్రీను, ఇప్పాక త్రివేణి, శృంగవరపుకోట నియోజకవర్గ యువత, మహి ళలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చేతివృత్తుల వారి ఆర్థిక బలోపేతానికి 'పిఎం విశ్వకర్మ'

17 నుంచి కామన్ సర్వీస్ సెంటర్ల ద్వారా రిజిస్ట్రేషన్

విశాలాంధ్ర-భోగాపురం : దేశవ్యాప్తంగా ఉన్న చేతి వృత్తుల వారిని ఆర్థికంగా బలోపేతం చేయడానికి పి ఎమ్ విశ్వకర్మ పథకం ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతుంది. గురు-శిష్య వారసత్వ పరంపరను ప్రోత్సహించి దాన్ని పెంపొందించడంతోపాటు సంప్ర దాయ పనిముట్లను, చేతులను ఉపయోగించి పనిచేసే కళాకారుల 'కుటుంబ ఆధారిత వృత్తుల'ను బలోపేతం చేయడమే పిఎం విశ్వకర్మ పథకం ముఖ్య ఉదేశం. చేతిపనుల వారు, కళాకారులు చేసే ఉత్పత్తుల నాణ్యతను పెంచడం, వారిని దేశీయ, గ్లోబల్ మార్కెట్‌తో అనుసంధానించడం ఈ పథకం వెనుక ఉన్న మరో ఉద్దేశమని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద కళాకారులు, చేనేత కార్మికులకు 'పీఎం విశ్వకర్మ" సర్టిఫికెట్‌తో పాటు గుర్తింపు కార్డును అందిస్తారు. అలాగే, తొలి విడతగా లక్ష వరకు, రెండో విడతగా రూ. 2 లక్షల రుణ సహాయాన్ని 5 శాతం వడ్డీతో ఇస్తారు.దేశంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని కళాకారులు, చేతివృత్తులవారికి ఈ పథకం వర్తిస్తుంది. తొలుత 18 సంప్రదాయ వృత్తులకు ఈ పథకాన్ని అందించ నున్నారు. అవేంటంటే... వడ్రంగి, స్వర్ణకారులు, కుమ్మరి, కమ్మరి, శిల్పులు-రాతి పనిచేసేవారు, చెప్పులు తయారు చేసేవారు, మేసన్, తాపీ పని, బుట్టలు-చాపలు-చీపుర్లు-తాళ్లు అల్లేవారు, సంప్రదాయకంగా బొమ్మలు తయారు చేసేవారు, బార్బర్, పూలదండలు చేసేవారు, లాండ్రీ పనివారు, టైలర్, చేపల వలలు తయారు చేసేవారు, ఆయుధాలు తయారు చేసేవారు, సుత్తి-పనిముట్లు తయారు చేసేవారు, అలాగే ఇతర చేతి వృత్తుల వారు అర్హులు. 'పీఎం-విశ్వకర్మ" పథకానికి చేతివృత్తుల వారికి బేసిక్, అడ్వాన్స్‌డ్ స్థాయిలో ఈ శిక్షణ ఇస్తూ ట్రైనీలకు రోజుకు రూ. 500 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తారు.పనిముట్ల కొనుగోలుకు అవసరమైన వారికి రూ.15,000 ఆర్థిక సహాయం అందిస్తారు.ఈ పథకం ద్వారా తొలి ఏడాది 5 లక్షల కుటుంబాలకు, అయిదేళ్లలో మొత్తం 30 లక్షల కుటుంబాలకు లబ్ది చేకూర్చాలని కేంద్రం యోచిస్తుంది. విశ్వకర్మ జయంతి సెప్టెంబర్ 17న ఈ ప్రాజెక్ట్ ప్రారంభిస్తారు. పి ఎమ్ విశ్వకర్మ కు అర్హులందరు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, 17 నుంచి కామన్ సర్వీస్ సెంటర్ల ద్వారా రిజిస్ట్రేషన్ ప్రారంభిస్తామని కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటన ద్వారా తెలిపింది.

తూతూ మంత్రంగానే..!

మమ అనిపించిన పిహెచ్‌సి అభివృద్ధి కమిటీ సమావేశం

విశాలాంధ్ర-జామి: మండల కేంద్రంలోని పిహెచ్‌సి.. దాదాపు రోజుకు 100మందికి పైగా ఓపి నమోదవుతోంది. కానీ సౌకర్యాలు చూస్తే మాత్రం పెదవి విరాల్సి వస్తోంది. ఇద్దరు వైద్యులుతో అవసరమైన సిబ్బందితో 24 గంటలు సేవలు అందించాల్సిన ఆసుపత్రి. ఇక పది పడకలు అనేవి లేకపోయినా పది పడకల ఆసుపత్రిగానే చెబుతుంటారు. ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈఆసుపత్రి అభివృద్ధికి ప్రభుత్వం నిధులను మంజూరు చేయడం జరుగుతుంది. ఈనిధులను ఏవిదంగా ఖర్చు చేయాలో, ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన పరికరాలను, పనులను తీర్మానించాల్సిన అభివృద్ధి కమిటీ సమావేశం మాత్రం తూతూ మంత్రంగానే జరిపిస్తున్నారు. బుధవారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం కమిటీ చైర్మన్,ఎంపిపి ఎస్.అరుణ అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశానికి జెడ్‌పిటిసి, ఎంపిడివో, తహశీల్దార్, స్థానిక జామి సర్పంచ్, వైద్యాధికారిణి హాజరైనట్లుగా తెలిసింది. ఆసుపత్రికి అవసరమైన స్టేషనరీ సామాన్లు కొనుగోలు, ఇతర ఖర్చులుకోసం ఈసమావేశంలో తీర్మాణం చేసి మమ అనిపించేసారని సమాచారం. అభివృద్ధి కమిటీ సమావేశంకు మీడియాను దూరంగా ఉంచడం విశేషం.

టైలరింగ్ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్ల పంపిణీ

విశాలాంధ్ర-గరివిడి: స్థానిక గరివిడి మండల సమాఖ్య కార్యాలయంలో భరత్ డైనమిక్స్ లిమిటెడ్ వారి సహకారంతో 3 నెలలు పాటు టైలరింగ్ పై శిక్షణ తీసుకొన్న మహిళలకు సర్టిఫికెట్స్ పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా గరివిడి జడ్పీటీసీ సభ్యులు వాకాడ శ్రీను వాసరావు, ఎంపీపీ భర్త మాజీ ఏఎంసీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు చేతులమీదుగా సర్టిఫికెట్స్ ను లబ్ధిదారులకు పంపిణి జరిగింది. కార్యక్రమంలో గరివిడి ఏరియా కో ఆర్డినేటర్ బి. బంగారమ్మ, ఏపిఎం ఎల్.పద్మ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి : రమేష్ కుమార్

విశాలాంధ్ర-రామభద్రపురం : కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని విధాలుగా రాష్ట్రాన్ని దేశాన్ని అభివృద్ధి చేయవచ్చని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సరగడ రమేష్ కుమార్ అన్నారు. బుధవారం తారాపురం జన్నివలస, మిర్తివలస, కొట్టక్కి, రొంపిల్లి, రామభద్రపురం గ్రామాలలో రాహుల్ గాంధీ పిలుపుమేరకు చేయి చేయి కలుపుదాం దేశాన్ని అభివృద్ధి పరుచుకుందాం అనే కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో ప్రజలతో కాంగ్రెస్ పార్టీ వివిధ విధానాలపై కరపత్రాలు ద్వారా ప్రజలకు వివరించారు. వందేళ్ళ చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఉంటే రైతులు సుసంపన్నలుగా ఉంటారని అన్నారు. రైతే లేకపోతే దేశం లేదని అన్నారు. రైతులు సస్య శ్యామలంగా ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ దేశంలోనూ రాష్ట్రంలోనూ అధికారంలోకి ప్రజలు తీసుకురావాలని కోరారు.. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ వెంకట్రావు, శ్రీనివాసరావు, బాడంగి రామభద్రపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ బొబ్బిలి సీనియర్ సివిల్ జడ్జికోర్టు వారి దివ్యసముఖమునకు
I.A 121/2023 IN O.S. 5/2019
బిట్వీన్
కనిమెరకల సత్యం ... పిటీషనరు/వాది
ఎండ్
వరాహగిరి రాజు(డైడ్) వగైరాలు
...రెస్పాండెంట్లు/ప్రతివాదులు
To,
2. వరాహగిరి రత్నకుమారి భర్త లేటు రాజు, వయస్సు 55 సం॥లు, బొబ్బిలి, విజయనగరం జిల్లా
3. వరాహగిరి సన్యాసిరావు తండ్రి లేటు రాజు, వయస్సు 47 సం॥లు, రెస్టుడూ
4. వరాహగిరి మురళి తండ్రి లేటు రాజు, వయస్సు 45 సం॥లు, రెస్టుడూ
5. వరాహగిరి జగదీష్ తండ్రి లేటు రాజు, వయస్సు 39 సం॥లు, రెస్టుడూ
పై నెంబరు దావాలో యిందలి ప్రతివాది పై సొమ్ము రాబట్టే నిమిత్తం పై కోర్టులో దావా దాఖలు చేసియున్నాను. సదరు దావాలోని ఐ.ఏ. /2023 అను పిటీషను ఆర్డర్ 22 రూలు 4 పిటిషను దాఖలు చేసియున్నాను. సదరు పిటిషను వాయిదా తేది.**20-09-2023** కి వాయిదా అయి వున్నది. సదరు వాయిదా దినం పై కోర్టులో ఉదయం **10.30** గం॥లకు స్వయంగా గాని వకీలు ద్వారా గాని పైకోర్టులో హాజరు కావలెయును లేని యెడల మీ పరోక్షమందు తీర్మాణించబడునని యిందు మూలంగా తెలియజేయడమైనది.
బై ఆర్డరు
కందాపు ప్రసాద రావు
వాది తరుపు అడ్వకేట్
బొబ్బిలి
బొబ్బిలి,
తేది: 12-09-2023

సీతానగరం వంతెనపై గోతులను కప్పిన ఎస్ఐ నీలకంఠం

విశాలాంధ్ర-సీతానగరం: మండల కేంద్రంలో సువర్ణముఖి నదిపై ఆర్ అండ్ బి వంతెనపై పెద్ద గోతులు ఏర్పడటంతో వాహనదారులు పడుతున్న ఇబ్బందులతో పాటు ట్రాఫిక్ నిలిచిపోతున్న సంఘటనలు చూసిన ఎస్ఐ నీలకంఠం తన సిబ్బందితో కలిసి గోతులను పూడ్చే కార్యక్రమాన్ని బుదవారం నిర్వహించారు. 15రోజుల క్రితం ఒక్కసారి కూడా ఆయనే దగ్గరుండి కప్పించారు. నిత్యం అంతరాష్ట్ర వాహనాలు, బారీ వాహనాలు వెళ్ళడమే గాక గతఏడాదిగా మూడోరైల్వే లైన్ పనులు వల్ల వారికి సంబందించి పెద్ద ఎత్తున వాహనాలు ఈవంతెన రోడ్డుపై నుండే వెళ్తున్నాయి. దీనివల్లనే రోడ్డు తరచూ మరమ్మతులు గురవుతున్నట్లు స్తానిక ప్రజలు ఆరోపణ చేయడం గమనార్హం.

పర్యాటక అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-బెలగాం : ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పర్యాటక శాఖ అందజేయనున్న అవార్డులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎన్. నారాయణరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యాటక రంగంలో విశిష్ట సేవలు అందించిన వారికి పోటీలు నిర్వహించి అవార్డులను ప్రదానం చేయనున్నట్లు ఆయన8 చెప్పారు. ఔత్సాహికులు %షుష్.శీబతీఱయిఎ.న్రశీజ.ఱఅ% వెబ్ సైట్ నుంచి దరఖాస్తును డౌన్ లోడ్ చేసుకుని ఈ నెల 19వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు ఆన్ లైన్ లో సమర్పించాలని కోరారు. ఎంపిక చేసిన వారికి పర్యాటక దినోత్సవం సందర్భంగా అవార్డులు అందించడం జరుగుతుందని వివరించారు.

చంద్రబాబు అరెస్ట్ కు వ్యతిరేకంగా నిరాహారదీక్ష లు



విశాలాంధ్ర -కురుపాం: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసిస్తూ టిడిపి శ్రేణులు స్థానిక పార్టీ కార్యాలయం వద్ద మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దత్తి లక్ష్మణరావు, టిడిపి సీనియర్ నాయకులు ద్వారపరెడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వైసీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు నాయుడు పై కక్షపూరితమైనటువంటి చర్యలు చేపడుతున్నారని ఇది సమంజసం కాదని స్కిల్ డెవలప్మెంట్ పథకం కింద ఎంతోమంది యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి ఉపాధి కల్పించిన చంద్రబాబు పై అనవసరమైనటువంటి ఆరోపణలు చేసి అక్రమ అరెస్టు చేయడం సమంజసం కాదని, ప్రజలు ఇవన్నీ చూస్తూ గమనిస్తున్నారని కార్యక్రమంలో టిడిపి నాయకులు బంటి రాజు, బిడ్డిక పద్మావతి, తాడంగి రామారావు, చందక రామకృష్ణ, కొండలరావు, మంజువాణి తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా వారియర్స్ యంత్రంలా పనిచేయాలి : ఎమ్మెల్యే



విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: సోషల్ మీడియా వారియర్స్ ఒక యంత్రంలా పనిచేయాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. బుధవారం స్థానిక లయన్స్ కళ్యాణ మండపంలో రాష్ట్రంలోనే మొట్ట మొదటి సారిగా 600 పైచిలుకు వారియర్స్ తో పార్వతీపురం నియోజకవర్గం వైసీపీ సోషల్ మీడియా ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల 175 నియోజకవర్గాలలో మొట్టమొదటిసారిగా పార్వతీపురం నియోజకవర్గ కేంద్రంలో సోషల్ మీడియా వారియర్స్ ఆత్మీయ సమావేశం ఆనందదాయ కమన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు శోభా హైమావతి, మున్సిపల్ చైర్ పర్సన్ బోనుగౌరేస్వరి పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ మంత్రి రవికుమార్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ నవరాజు, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షకు సిద్ధం

కలెక్టర్ నిశాంత్ కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం/బెలగాం : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు ఈ నెల 30వ తేదీ నుండి ప్రారంభమవుతుందని, జిల్లాలో స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులో లేరని, ఇతర ప్రాంతాల నుండి అనుసంధానం చేయాలని కోరారు. దీనిపై వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి ఎంటి కృష్ణబాబు స్పందిస్తూ ఇప్పటికే స్పెషలిస్ట్ వైద్యులను అనుసంధానం చేశామన్నారు. సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజల్లోకి ఇప్పటికే చేరిందని, మరింత అవగాహన వచ్చుటకు అన్ని చర్యలు తీసుకుంటామని, ప్రతి ఇంటిని జల్లెడ పట్టి ఆరోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తిస్తామని పేర్కొన్నారు. వాలంటీర్లు ముందుగా ఈ నెల 15వ తేదీ నుండి ఇంటింటికీ వెళతారని, తరువాత రోజున ఎఎన్ఎం, ఆశా బృందం వెళ్లి పరీక్షలు నిర్వహించి కేస్ షీట్ తయారు చేస్తారని చెప్పారు. వైద్య శిబిరాలు షెడ్యూల్ ముందుగా తెలియజేస్తామని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం, ప్రతి గ్రామం ఆరోగ్య బాధ్యత ఇందులో ఇమిడి ఉందని, దీనిని ప్రతిష్టాత్మకంగా ప్రాధాన్యతతో చేపడతామని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో పాటు ఆరోగ్య శ్రీ ఉపయోగించుకునే విధానంపై అవగాహన కల్పిస్తామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథరావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా. బి. వాగ్దేవి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్రరావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా విద్యా శాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె. విజయగౌరి, మునిసిపల్ కమీషనర్ జె. రామ అప్పల నాయుడు, జగనన్న ఆరోగ్య సురక్ష ప్రోగ్రాం అధికారి డా. ఎం. వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ కు గుర్తింపు కార్మిక విజయం



విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఎంప్లాయిస్ యూనియన్ కు ప్రభుత్వం జిఓ. నెం.97 ద్వారా మన రిక్వెస్ట్ మేరకు, ఎండి సూచన మేరకు గుర్తింపు లభించిందని ఈ గుర్తింపు కార్మిక విజయం అని ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మరిపి.శ్రీనివాసరావు అన్నారు.ఎంప్లాయిస్ యూనియన్ కు ప్రభుత్వ గుర్తిపు లభించిన సందర్భంగా బుధవారం స్థానిక డిపో గేట్ వద్ద సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన యూనియన్ కు గుర్తింపు వచ్చుటకు సహక రించిన ముఖ్యమంత్రికి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, ఎండి కి, కృషి చేసిన ఏపి జెఏసి అమరావతి రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లుకి ఈ సందర్భంగా ధన్యవాద ములు తెలియచేసారు. ఉద్యో గులందరికీ స్వీట్లు పంచి, టపాసులు పేల్చారు. ఈ గేట్ మీటింగు లో ఉద్దేశించి డిపో సెక్ర టరీ కత్తిరి. నర్సింగ రావు, జోనల్ నాయకురాలు కెబి లత, ఎ. అన్నపూర్ణమ్మ, జిల్లా నాయకులు బి.ఆనంద్, డిపో నాయకులు పిఎల్ నాయుడు, ఆర్. నాగరాజు, టికెఎస్ రావు, పికెఎం నాయుడు, రాజనాల శ్రీను, గేరేజి సెక్రటరీ యు.తేజేశ్వరరావు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మొన్న బస్సు నేడు రైల్వే గేట్ ను నాశనం చేసిన గజరాజు

విశాలాంధ్ర-కొమరాడ: గత కొద్ది సంవత్సరాలు నుండి కొమరాడ మండలానికి ఏనుగులు బెడద తప్పదని మండల ప్రజలు ఆవేదన రక్తం చేస్తున్నారు. గత కొద్దిరోజుల నుండి ఏనుగుల గుంపు నుండి ఒక ఏనుగు ఒంటరిగా ఉండిపోవడంతో ఆ ఏనుగు రోడ్డు మీదకి వచ్చి ఎప్పటికప్పుడు భయభ్రాంతులకు గురిచేస్తుంది. గత కొద్ది రోజుల క్రితం ఒక ప్రైవేటు బస్సును ముందు బాగానే పూర్తిగా నాశనం చేసిన విషయం తెలిసిందే. ఇది ఇలా ఉండగా బుధవారం ఉదయం విక్రంపురం పంచాయతీలో విక్రంపురం గ్రామంలో రైల్వే గేటు పూర్తిగా ఈ గజరాజు పూర్తిగా ధ్వంసం చేసింది. అక్కడే ఉన్న సిబ్బంది రైల్వే శాఖకు సమా చారం ఇచ్చారు ఈ సందర్భంగా టిడిపి అరకు పార్లమెంట్ రైతు అధ్యక్షులు దేవకోటి వెంకట నాయుడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఐదు ఆరు సంవత్సరాల నుండి మండలంలో ఏనుగులు వస్తున్నాయని ఆయన తెలిపారు మరియు ఏనుగులు తరలించడంలో ప్రభుత్వ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించే ఏనుగులు గుంపును తరలించవలసిందిగా మండల రైతులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు.

సమాజ క్షీణత కు దారితీస్తున్న పాలక పక్ష వైఖరి...!

విశాలాంధ్ర-పాలకొండ: టీడీపీ పాలకొండ నియోజకవర్గ ఇన్చార్జి నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో పాలకొండ నియోజకవర్గం, పాలకొండలో శ్రీ కోట దుర్గమ్మ వారి ఆలయం వద్ద రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ జరుగుతున్న నిరసన కార్యక్రమానికి సీపీఐ పాలకొండ నియోజకవర్గ కార్యదర్శి బుడితి అప్పల నాయుడు పాల్గొని మద్దతు ఇచ్చారు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవస్థలను పాలకుపక్షాలు గుప్పెట్లో పెట్టుకొని ప్రతీకార చర్యలకు పూనుకుంటూ పోతే సమాజం అంతర్ కలహాలకు లోనైతే నియంత్రించే వ్యవస్థలు పట్టు కోల్పోతాయని, ఇలాంటి చర్యలు సరికాదన్నారు. ఆర్థిక నేరం ఎవరు చేసినా తప్పే అదే సమయంలో రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్షాల నోరు మూయిం చటానికి ఎలాంటి ప్రజాస్వామ్యత చర్యలు సరికాదని, ముఖ్యమంత్రికి గతంలో 16 నెలలు జైల్లో ఉన్న అనుభవం, నేడు రాష్ట్రంలో ఉన్న ప్రధాన ప్రతిపక్షాల పైన ఇలాంటి అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేయడం ద్వారా రాష్ట్రంలో అందరూ ఆర్థిక నేరగాలే అనే అభిప్రాయాన్ని ప్రజలలో కల్పించడం కోసమే తప్ప మరొకటి కాదని ప్రజలన్నీ గ్రహిస్తున్నారని అన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయరాలు సరోజినిదేవీ కి డిటో్క చైర్మన్ సత్కారం

విశాలాంధ్ర-సీతానగరం: టీచర్స్ డే సందర్బంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయరాలుగా ఎంపికైన జోగమ్మపేట కేజీబీవీ సైన్స్ టీచర్ పెదప్రోలు సరోజినిదేవీను రాష్ట్ర టిడ్కోచైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ దుస్సాలవకప్పి సత్కరించారు.బుదవారం జోగమ్మపేట కేజీబీవీ కళాశాలలో ఓటు హక్కు అర్హత కలిగిన వారు తప్పని సరిగా ఓటుహక్కును నమోదు చేసుకోవాలని కోరారు. ఈసందర్భంగా ఇదేపాఠశాలలో సైన్స్ టీచర్ గా పనిచేస్తూ పిల్లలను ఉత్తమ విద్యార్థులుగా తయారు చేస్తున్న సరోజినీదేవి(శైలజ) కు రాష్ట్రస్థాయి అవార్డు అందుకోవడం మన నియోజక వర్గానికి,జిల్లాకు మంచి పేరును తెచ్చారని ప్రశంసలు తెలిపారు. ఈకార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సంధ్య, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-సీతంపేట: ఇంజనీరింగ్ పనులను వేగవంతం చేయాలని ఐటిడిఎ పీవో కల్పన కుమారి అన్నారు. బుధవారం పంచాయతీరాజ్ ఆర్డబ్ల్యూఎస్ గృహ నిర్మాణ శాఖ గిరిజన సంక్షేమ శాఖ విద్యుత్ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కల్పనకుమారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం పనులను పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో క్లోరినేషన్ క్రమం తప్పకుండా చేపట్టాలని అన్నారు. గిరిజన గ్రామాలకు తాగునీరు సౌకర్యం కల్పించాలన్నారు. హౌసింగ్ లే అవుట్లకు నీరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని అన్నారు. టూరిజం ప్రాజెక్టులు వేగవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పీఆర్ ఈఈ రాధారాణి, గిరిజన సంక్షేమ ఈఈ సింహాచలం, పీఆర్ డీఈలు, ఆర్ డబ్ల్యుఎస్ డీఈలు, ఏఈలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మహారాజశ్రీ బొబ్బిలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జికోర్టు వారి దివ్యసముఖమునకు
EP. 47/2022 IN O.S.113/2012
బిట్వీన్
కర్రి అప్పారావు ... డిక్రి హోల్డర్
ఎండ్:
ద్వారపురెడ్డి అప్పలనాయుడు వగైరాలు
.... రెస్పాండెంట్లు/జె.డి.ఆర్స్
To,
జె.డి.ఆర్ నెం.1
ద్వారపురెడ్డి అప్పలనాయుడు తండ్రి లేటు పెదరాములు, వయస్సు 55 సం॥లు, ఎంప్లాయ్, జె.కె. పేపర్ మిల్, రాయఘడ ఒరిస్సా రాష్ట్రం
పై నెంబరు అమలు యిందలి జె.డి.ఆర్‌ల పై రిజిస్ట్రేషన్ చేయించే నిమిత్తం అమలు దాఖలు చేసి యున్నాను. సదరు అమలు వాయిదా తేది. **15-09-2023** కి వాయిదా అయి వున్నది. సదరు వాయిదా దినం పై కోర్టులో ఉదయం **10.30** గం॥లకు స్వయంగా గాని వకీలు ద్వారా గాని పైకోర్టు లో హాజరు కావలెయును లేని యెడల మీ పరోక్షమందు తీర్మాణించబడునని యిందు మూలంగా తెలియజేయడమైనది.
బై ఆర్డరు
కందాపు ప్రసాద రావు
డి. హెచ్.ఆర్ తరుపు అడ్వకేట్
బొబ్బిలి
బొబ్బిలి,
తేది: 12-09-2023

విద్యతో పాటు క్రీడల్లో నైపుణ్యం సాధించాలి

మండల వైసీపీ అధ్యక్షులు తాడ్డి వేణుగోపాల రావు

విశాలాంధ్ర-మెరకముడిదాం: విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో నైపుణ్యం రానించాలని మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాడ్డి వేణుగోపాలరావు పిలుపునిచ్చారు. మంగళవారం నాడు గర్భాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడా ఈ పోటీలును స్థానిక సర్పంచ్ గాబ్రియేలు తో పాటు మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు టి వేణుగోపాలరావు, కె వెంకట రావు, ఎస్ వెంకటరమణ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాడ్డి వేణుగోపాల రావు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో నియోజకవర్గం, స్థాయితో పాటు జిల్లా స్థాయిలో స్థానం సంపాదించిన విద్యార్థులుకు ఎల్ల వేళల మా సహకారం ఉంటుందని తెలిపారు రెండో రోజు 13 స్కూల్ నుంచి పాల్గొనడం జరిగింది ఎంఈఓ చంద్రశేఖర్ చెప్పడం జరిగింది. గర్భాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వై ఎస్ ఎంపిపి హరిబాబు, వైసీపీ నేతలు పి కృష్ణమూర్తి, జి గాబ్రియేలు, సర్పంచ్, ఎంపి టిసి లు తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్‌లో 150మంది క్రీడాకారుల ఎంపిక

విశాలాంధ్ర-బెలగాం: పార్వతీపురం మన్యం జిల్లా స్కూల్ గేమ్స్ అథెలెట్స్, షటిల్ బ్యాడ్మింటన్, టెన్నికాయిట్ తో పాటు త్రో బాల్ వంటి క్రీడల్లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఎంపికకు సుమారు 150మంది క్రీడా కారులు ఎంపిక చేయడం జరిగిందని స్కూల్ గేమ్స్ కార్యదర్శి డిటి గాంధీ, జిల్లా కోఆర్డినేటర్ ఎం. వాసుదేవ రావు నాయుడు తెలిపారు.

ఇన్నర్ వీల్‌క్లబ్ ద్వారా సంక్షేమ కార్యక్రమాలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఈ ఏడాది ఇన్నర్ వీల్ క్లబ్ ద్వారా పలు సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని క్లబ్ అధ్యక్షురాలు కాపుగంటి సుధ పేర్కొన్నారు. పట్టణంలోని రింగ్ రోడ్డు సుజాత కన్వెన్షన్ హాల్ లో బుధవారం జరిగిన మహిళా ఉత్సవ్ 2023ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ మహిళ ఉత్సవ్ లో మహిళలచే రూపొందించబడిన వివిధ రకాల చేతి వృత్తుల ఉత్పత్తుల స్టాల్ లను ఏర్పాటు చేశామని, వీటి ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఇన్నర్ వీల్ క్లబ్ ద్వారా ఈ ఏడాది సేవా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహణకు వెచ్చిస్తామన్నారు. తమ కార్యవర్గం ఆధ్వర్యంలో వికలాంగులకు వీల్ చైర్లు, పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ వంటి చిన్న చిన్న కార్యక్రమాలు చేశామని, ఈ మహిళా ఉత్సవ్ ద్వారా వచ్చిన ఆదాయంతో మెగా ప్రాజెక్టును ఇన్నర్ వీల్ క్లబ్ విజయనగరంలో ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు తాగునీటికి వాటర్ ప్యూరిఫైయర్లు ఏర్పాటు చేస్తామన్నారు. పోలియో నిర్మూలనకు నిధులు అందజేయడంతో పాటు ఉచిత వైద్య శిబిరాలు కొనసాగిస్తామన్నారు. ఈ మహిళా ఉత్సవ్ కు మూడు జిల్లాల నుంచి మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు . ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ కార్యదర్శి జి. సంధ్యారమ, ప్రాజెక్టు చైర్మన్ జి. శిరీష, కె.విజయ తదితరులు పాల్గొన్నారు.

విజయనగరంలో ఐసిఐసిఐ నూతన శాఖ ఏర్పాటు

విశాలాంధ్ర-విజయనగరం: విజయనగరం కృష్ణరాజపురంలో ఐసిఐసిఐ బ్యాంక్ తమ నూతన శాఖను ఏర్పాటు చేసింది. నగరంలో బ్యాంక్‌కి ఇది రెండో శాఖ. రింగ్ రోడ్ వద్ద ఉన్న ఈ శాఖలో ఏటీఎం-కమ్-క్యాష్ రీసైక్లర్ మెషిన్ ఉంది. ఇది వినియోగదారులకు 24 గంటలూ నగదు డిపాజిట్ మరియు ఉపసంహరణ సేవలను అందిస్తుంది. విజయనగరం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఈ శాఖను ప్రారంభించారు. సేవింగ్స్ కరెంట్ ఖాతాలు సహా విస్తృత శ్రేణి ఖాతాలు , ట్రేడ్ మరియు ఫారెక్స్ సేవలు, ఫిక్స్‌డ్ మరియు రికరింగ్ డిపాజిట్లు, రుణాలు- వ్యాపార రుణం, గృహ రుణం, వ్యక్తిగత రుణం, ఆటో లోన్ మరియు గోల్డ్ లోన్ - తో పాటుగా చెల్లింపులు మరియు కార్డ్ సేవలతో సహా సమగ్రమైన సేవలను ఈ శాఖ అందిస్తుంది. ఎన్ ఆర్ ఐ కస్టమర్లకు సైతం బ్యాంకింగ్ సేవలను కూడా ఈ శాఖ అందిస్తుంది. ఇది తమ ప్రాంగణంలో లాకర్ సౌకర్యాన్ని కూడా అందిస్తుంది.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

గడప గడపకులో ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర-శృంగవరపుకోట : పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. 262వ రోజు ఎస్.కోట -2 గ్రామ సచివాలయం పరిధిలో బుధవారం 'గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం' ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కుటుంబం సంతోషంగా ఉండటమే వైఎస్సార్సీపీ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 28.26 లక్షల కొత్త పింఛన్లు మంజూరు చేసిందని గుర్తు చేశారు. ప్రస్తుత వైఎస్సార్సీపీ ప్రభుత్వం పాలన, టీడీపీ ప్రభుత్వ పాలనా వ్యత్యాసాలను వివరించారు. ఈ సందర్భంగా ప్రతి గడపలోకి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. నేరుగా ప్రజలతో కలసి వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ ఇంకా మెరుగైన పరిపాలన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోనే సాధ్యమౌతుందన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి వారికి ముఖ్యమంత్రి పంపిన లేఖను అందజేస్తూ, మూడేళ్ళలో దేవుడి దయ, మీ అందరి చల్లని చూపులతో మంచి చేసామన్నారు. ఇక ముందు కుడా మంచి చేస్తామని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శోభ హైమావతి, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, స్టేట్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, మండల పార్టీ అధ్యక్షులు మోపాడ కుమార్, మండల జెసిఎస్ ఇంచార్జ్ వాకాడ సతీష్, ఏఎంసీ డైరెక్టర్ పార్వతి, వార్డు సభ్యులు మజ్జి శేఖర్, కోసూరి భారతి, కొఠాని ఈశ్వరి, ఆవాల కృష్ణ, సరిపల్లి గణేష్, సీతంపేట అప్పల సత్యం, మోపాడ కోటి, నిరుజ్యోగి శ్రీను, సీతంపేట నాగరాజు, ఈశ్వర నాయుడు, కదారి అప్పయ్య, సిమ్మ నాగరాజు, మండలంలో ఉన్న సర్పంచులు ఎంపీటీసీలు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

ఆశాజనకంగా వరి పంట

విశాలాంధ్ర-వేపాడ: మండలంలో వరి పంట ఆశాజనకంగా ఉంది. వరుణుడు కరుణిస్తూ అపుడపుడు జల్లులు కురిపిస్తుండడంతో వరి పొలాలన్ని పచ్చధనంతో కళకళ లాడుతున్నాయి. పడుతున్న వర్షాలకు చెరువులు కూడా బాగా నిండడంతో సాగునీటీ విషయంలో రైతన్నలు ధీమాగా ఉన్నారు. సకాలంలో సస్యరక్షణ చర్యలు కూడా చేపడుతుం డడంతో ఈ ఏడాది వరికి చీడపీడలు పెద్దగా ఆశించలేదు. ప్రభుత్వం కూడా రైతు భరోసా కేంద్రాల ద్వారా సకాలంలో ఎరువుల సరఫరా కూడా చేయడం వల్ల వ్యవసాయధికారుల సూచనల మేరకు మోతాదు మించకుండా ఎరువులు వేస్తున్నారు. దాంతో ప్రస్తుతం వరి చేలన్నీ ఏపుగా పెరుగుతున్నాయి. అలాగే ప్రస్తుతం మండల రైతాంగం వరిలో కలుపు తీత పనుల్లో నిమగ్నమై ఉన్నారు. వరి సాగులో ఈ ఏడాది పెట్టుబడులు బాగా పెరిగినప్పటికి మండలంలో మరో పంట సాగు చేసే అవకాశం లేక వరినే ప్రధాన పంటగా సాగు చేస్తున్న రైతాంగం అనుకూల వాతావరణం లో వరి దిగుబడులు బాగుంటే చాలని అభిప్రాయపడుతున్నారు.

పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణకు ప్రతిపాదనలు : కలెక్టర్ నిశాంత్‌కుమార్

విశాలాంధ్ర పార్వతీపురం : పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ కోసం సెప్టెంబర్ 23వ తేది నాటికి ప్రతిపాదనలు అందించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు పునశ్చరణ కార్యక్రమం, పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు 3,170 వివిపిఏటిఎస్ కేటాయించడం జరిగిందని, ఇప్పటికీ 2,170 అందాయని తెలిపారు. బెంగళూరు బిఇఎల్ నుండి వచ్చిన వివిపిఏటిఎస్ ను రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో స్వీకరించడం జరిగిందని తెలిపారు. కొత్త ఇవిఎం మిషన్ల స్కానింగ్ సెప్టెంబర్ 14,15 తేదీలలో జరుగుతుందన్నారు. సెప్టెంబర్ 20వ తేదీ నుండి ఇవిఎంలను పరీక్షించడం జరుగుతుందని, సంబంధిత రాజకీయ పార్టీల ప్రతినిధులందరూ సహకరించాలని కోరారు. అక్టోబర్ 1వ తేది నుండి ఇవిఎంలు, వివిపిఏటిఎస్ మొదటి స్థాయి తనిఖీ (ఎఫ్ఎల్ సి) జరుగుతుందని తెలిపారు. పాచిపెంట మండలం తుమ్మరపల్లి పంచాయతీ నూరు వరహాల పాడు గ్రామంలో ఉన్న పోలింగ్ కేంద్రంలో ఓటు వేయడానికి 9 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉన్నందున కొండమోసూరు గ్రామంలో కొత్త పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని పాచిపెంట మండలం కేరంగి గ్రామస్తులు వినతిపత్రం అందచేశారన్నారు. కొత్త పోలింగ్ స్టేషన్‌ను రూపొందించడానికి ఈఆర్ఓ, సాలూరు అసెంబ్లీ నియోజకవర్గ, ప్రాజెక్ట్ ఆఫీసర్, ఐటిడిఎ పార్వతీపురం ప్రాతినిధ్యంపై విచారణ జరిపి, నిర్దిష్టమైన సమాచారాన్ని సమర్పించాలని కోరారు. జిల్లాలో తొలగించిన ప్రతి ఓటు క్షుణ్ణంగా పరిశీలన జరుగుతోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అన్ని రకాల ఫారాలకు సంబంధించి మొత్తం దరఖాస్తులు 1,07,533 అందగా అందులో పాలకొండ నియోజకవర్గంలో 37,386, కురుపాం నియోజకవర్గంలో 30,738, పార్వతీపురం నియోజకవర్గంలో 16,387, సాలూరు నియోజకవర్గంలో 23,022 ఉన్నాయని చెప్పారు. ఇందులో 1,445 తిరస్కరించగా, 3,115 అంగీకరించడం జరిగిందని, 64,365 ఓటరు జాబితాలో చేర్చడం జరిగిందని, 38,608 పెండింగ్ లో ఉన్నాయని ఆయన వివరించారు. ఫారం 6 క్రింద 19,081 దరఖాస్తులు అందగా పాలకొండ నియోజకవర్గంలో 6,451, కురుపాం నియోజకవర్గంలో 5,979, పార్వతీపురం నియోజకవర్గంలో 2,945, సాలూరు నియోజకవర్గంలో 3,706 ఉన్నాయని చెప్పారు. ఫారం 7 క్రింద 22,867 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు. పాలకొండ నియోజకవర్గంలో 10,703, కురుపాం నియోజకవర్గంలో 4,980, పార్వతీపురం నియోజకవర్గంలో 3,516, సాలూరు నియోజకవర్గంలో 3,668 ఉన్నాయని చెప్పారు. ఓటరు జాబితాలో దిద్దుబాటు కోసం ఫారం 8 క్రింద 65,585 దరఖాస్తులు అందాయన్నారు. పాలకొండ నియోజకవర్గంలో 20,232, కురుపాం నియోజకవర్గంలో 19,779, పార్వతీపురం నియోజకవర్గంలో 9,926, సాలూరు నియోజకవర్గంలో 15,648 ఉన్నాయని చెప్పారు. ఏప్రిల్ 15 నుండి సెప్టెంబర్ 12 వరకు 9,700 ఓట్లు చేర్చగా పాలకొండ నియోజకవర్గంలో 4,003, కురుపాం నియోజకవర్గంలో 2,013, పార్వతీపురం నియోజకవర్గంలో 447, సాలూరు నియోజకవర్గంలో 3,237 ఉన్నాయని, 7,651 ఓట్లు తొలగించడం జరిగిందన్నారు. పాలకొండ నియోజకవర్గంలో 4,490, కురుపాం నియోజకవర్గంలో 1,393, పార్వతీపురం నియోజకవర్గంలో 113, సాలూరు నియోజకవర్గంలో 1,655 ఉన్నాయని చెప్పారు. 47,014 ఓటరులకు చేర్పులు మార్పులు చేయడం జరిగిందని అన్నారు. పాలకొండ నియోజకవర్గంలో 15,032, కురుపాం నియోజకవర్గంలో 14,616, పార్వతీపురం నియోజకవర్గంలో 4,872, సాలూరు నియోజకవర్గంలో 12,494 ఉన్నాయని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు, హెచ్ సెక్షన్ సూపరెండెంట్ డి. రవి కుమార్, భారతీయ జనతా పార్టీ ప్రతినిధి పారిశర్ల అప్పారావు, బహుజన సమాజ్ పార్టీ ప్రతినిధి టి. వెంకటరమణ, లోక్ సత్తా పార్టీ ప్రతినిధి కె. పాపారావు, సిపిఐ పార్టీ ప్రతినిధి కె. మన్మధరావు, సిపిఎం పార్టీ ప్రతినిధి పి. రాజ శేఖర్ , ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి జె. భాస్కరరావు, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి బిడి చంద్ర మౌళి , జనసేన పార్టీ ప్రతినిధి పైల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై శిక్షణ

విశాలాంధ్ర-సీతానగరం: ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈనెల 30నుండి నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై ప్రజలందరికీ అవగాహన కల్పించాలని మండల జిఎస్ డబ్ల్యుఎస్ ప్రత్యేక అధికారి, డ్వామా జిల్లా ప్రోజెక్టు డైరెక్టర్ కె.రామచంద్రరావు పిలుపు నిచ్చారు. బుదవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వైద్య సిబ్బందికి, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు. మండలంలోని 21గ్రామ సచివాలయంలలో రెండు టీముల ద్వారా ప్రత్యేక వైద్య నిపుణులు ద్వారా వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి తనిఖీలు, మందులు అందజేయడం జరుగుతుందన్నారు. ఎంపిడిఓ ఆధ్వర్యంలో ఒక టీం, తహశీల్దార్ ఆధ్వర్యంలో ఒక టీం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పాటశాల ఆవరణలో ఈవైద్యశిబిరాలు ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. నెలరోజుల పాటు ఈకార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యక్రమం గూర్చి జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డాక్టరు జగన్మోహన్ రావు అన్నిఅంశాలను వివరించారు. మండలస్థాయి అధికారులు కూడా టీంలలో ఉండి పర్యవేక్షణ బాధ్యతలను చూస్తారని ఎంపిడిఓ ప్రసాద్, తహశీల్దార్ ఎన్వీ రమణలు తెలిపారు. ఈనెల 30నుండి అక్టోబర్ 31వరకు 21గ్రామ సచివాలయంల్లో నిర్వహించే వివరాలను వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ ప్రసాద్, తహశీల్దార్ ఎన్వీ రమణ, వైద్యులు శిరీష, ఉషారాణి, రాధాకాంత్ ,పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఎం ఎల్ హెచ్ పీ లు ,హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబీనాయన ఆధ్వర్యంలో సామూహిక రిలే దీక్షలు

విశాలాంధ్ర-బొబ్బిలి: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్ కేసులో అక్రమ అరెస్ట్, పార్టీ నేతలు, కార్యకర్తలపై పోలీసుల దాడులకు నిరసనగా పార్టీ అధిష్టానం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల ఆదేశాలమేరకు బుధవారం టిటిడి నియోజకవర్గ ఇంచార్జ్ బేబీనాయన ఆధ్వర్యంలో కార్యకర్తలు చేపట్టిన బాబుతో నేను కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ దీక్షలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి అల్లాడ భాస్కరరావు, రాష్ట్ర బీసీ సెల్ జనరల్ సెక్రటరీ రౌతు.రామమూర్తి, పట్టణ టిడిపి అధ్యక్షుడు రాంబార్కి.శరత్ బాబు, విజయనగరం పార్లమెంట్ మెయిన్ కమిటీ అఫీషియల్ స్పోక్స్ పర్సన్ పువ్వల.శ్రీనివాసరావు, బొబ్బిలి పట్టణ ఫ్లోర్ లీడర్ గెంబలి.శ్రీనివాసరావు ,విజయనగరం పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షుడు సుంకరి సాయిరమేష్, గొట్టాపు సత్యం నాయుడు,బొబ్బిలి పట్టణ ప్రస్తుత మరియు మాజీ కౌన్సిలర్స్, బొబ్బిలి మండల ప్రస్తుత మాజీ సర్పంచులు ఎంపీటీసీలు,తెలుగు యువత కమిటీ సభ్యులు,ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అరెస్టుపై కొనసాగుతున్న నిరసనలు

మెంటాడ: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ మండలంలో నిరసన కార్యక్రమాలు కొనసాగుతూనే ఉన్నాయి. బుధవారం మండల కేంద్రంలో అరకు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు గెద్ద అన్నవరం ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై మండలంలో ఏ విధమైన నిరసనలు ధర్నాలు నిర్వహించాలో చర్చించడం జరిగింది. అనంతరం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి సినిమా హాల్ జంక్షన్లో మానవహారం నిర్వహించి నిరసనలు తెలియజేశారు. ఈ సందర్భంగా అన్నవరం మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టును ప్రజాస్వామ్య వాదులంతా ముక్తకంఠంతో ఖండించవలసిన అవసరం ఉందన్నారు. వైసీపీ కక్షపూరిత చర్యలు పూనుకుంటుందని, ఆ పార్టీ పతనానికి ఇదే ప్రారంభమనీ అన్నారు. మండల టిడిపి నాయకుల పిలుపుమేరకు వివిధ గ్రామాల నుండి వచ్చిన నాయకులు పెద్దలు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి గొర్లె ముసలి నాయుడు, సాలూరు నియోజకవర్గం టిడిపి యువజన సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ రెడ్డి ఎర్రి నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి సిరిపురపు గురునాయుడు, బీసీ సెల్ అధ్యక్షులు రెడ్డి రాజగోపాల్, సీనియర్ నాయకులు చొక్కాకు సన్యాసినాయుడు కోరిపల్లి రాజు కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష లో విద్యార్థులకు నేత్ర పరీక్షలు

విశాలాంధ్ర-బెలగాం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమంలో భాగంగా రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సెప్టెంబర్ 11నుండి 30 వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఇందులో భాగంగా జిల్లా కంటి వెలుగు సెల్ నేత్ర వైద్య అధికారి జె. నగేష్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పార్వతీపురం ఏకలవ్య పాఠశాలలో విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహించి 8మంది విద్యార్థులకు దృష్టి దోషం వున్నట్లు గుర్తించి వారికి కళ్ల జోళ్లకు సిఫారసు చేసినట్లు, త్వరలో జరగనున్న జగనన్న సురక్ష ఆరోగ్య వైద్య శిబిరాలలో కళ్ల జోళ్లు వంపిణీ చేస్తామని అలాగే ఇతరత్రా వ్యాధులకు మందులు పంపిణీ చేస్తామన్నారు. నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు నేత్ర వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నేత్ర దానంపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. జిల్లా అంధత్వ నివారణ అధికారి సుకుమార్ బాబు మాట్లాడుతూ నేత్ర పరీక్షలు విద్యార్థులు అందరూ చేయించుకోవాలని తద్వారా కంటి చూపు కాపాడుకోవడానికి శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ పట్నాయక్, నేత్ర వైద్య సహాయకులు ఉమామహేశ్వరి, ఆరోగ్య కార్యకర్త నారాయణమ్మ, ఆశా కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

కాంబో వీధి నుండి ప్రారంభమైన గడపగడపకు..

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: నగరంలోని 47 వ డివిజన్ కంటోన్మెంట్ ప్రాంతం కాంబో వీధి నుండి ప్రారంభమైన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ కోలగట్ల తమ్మన్న శెట్టి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అమలు తీరును వివరిస్తూ ఇంకా పథకాలు పొందలేని వారి వివరాలను తెలుసుకొని అందుకు గల కారణాలను వివరించారు. ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ పథకాలు తమ ముంగిటకే చేరి నేరుగా తమ ఖాతాలకు నిధులు జమ కావడంతో స్థానికల్లో ఆనందం వ్యక్తం అయింది. ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కోలగట్ల తమ్మన్నశెట్టి మాట్లాడుతూ ఎన్నికల హామీలో ఇచ్చిన ప్రతి ఒక్క వాగ్దానాన్ని అమలు చేస్తూ వైసిపి ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువవుతుందని అన్నారు. మధ్యవర్తులు, దళారులు లేకుండా అవినీతి రహితంగా సచివాలయ వ్యవస్థ ద్వారా నేరుగా పథకాలు అందుతున్నాయని అన్నారు. ప్రతి ఇంటా సంక్షేమ పథకాల పంట రూపంలో జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సహకారం మరువలేనిది అన్నారు. స్థానికంగా కోలగట్ల వీరభద్ర స్వామి అన్ని ప్రాంతాలలో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తూ ప్రజావసరాలను తీర్చుతున్నారని గుర్తు చేశారు. స్థానిక కార్పొరేటర్ పట్నాన పైడిరాజు మాట్లాడుతూ తమ డివిజన్లో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు సాగుతున్నాయి అన్నారు. ఎన్నో ఏళ్లుగా అపరిష్కృత సమస్యలను కూడా పరిష్కరిస్తూ ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జి దూబే తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పై హెచ్‌ఎంలతో సమావేశం

విశాలాంధ్ర-తెర్లాం: మండల పరిషత్ కార్యాలయం లో జగనన్న ఆరోగ్య సురక్ష పై మండలములోని అన్ని స్కూళ్ల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఎస్.రామకృష్ణ మాట్లాడుతూ సెప్టెంబర్ 30వ తేదీ నుండి నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రతీ విద్యార్థి యొక్క ఆరోగ్య భవిషత్తు మొత్తం మీ చేతులతో వుందని, ఏ.ఎన్.ఎం. మరియు ఎం.ఎల్.హెచ్.పి.ల సర్వే నాటికి ప్రతీ విద్యార్థి యొక్క ఆరోగ్య స్థితిగతులు తెలుసుకొని, విద్యార్థి యొక్క స్థితిగతులను తెలిపే పుస్తకములో పొందుపరచాలని సూచించారు. మరియు కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పించాలని కోరారు.

సంక్షేమమే ధ్యేయంగా పాలన

విశాలాంధ్ర-నెల్లిమర్ల: సంక్షేమమే ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం పాలన సాగిస్తుందని జెడ్పీటీసీ గదల సన్యాసినాయుడు అన్నారు. నెల్లిమర్ల మండలం కొండ వెలగాడలో జెడ్పీటీసీ చేతుల మీదుగా నూతనంగా మంజూరైన సామాజిక పింఛన్లను బుధవారం పంపిణీ చేశారు. గత నాలుగేళ్లలో కొండవెలగాడలో సంక్షేమ పథకాలు అమలు చేయడానికి ప్రభుత్వం రూ.22.70 కోట్లు వెచ్చించిందన్నారు. వైసిపి ప్రభుత్వం ద్వారా న్యాయం జరిగితేనే మమ్మల్ని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి యర్రా రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట...

విశాలాంధ్ర- పాచిపెంట: ప్రజారోగ్యానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని ఎంపీపీ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ(హెచ్‌డిఎస్) చైర్మన్ బద్నాన ప్రమీల అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విధి, విధానాలపై స్థానిక పిహెచ్సి వైద్య అధికారుల సమక్షంలో ఏఎన్ఎం ఆశ వర్కర్, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు దిశా నిర్దేశంచేశారు. ఈనెల 30నుంచి సచివాల యాలు వారీగా హెల్త్ క్యాంపులు నిర్వహించనట్లు ఆమె తెలిపారు. హెల్త్ క్యాంప్ నిర్వహించడానికి ముందు గ్రామాల్లో ఆరోగ్య కార్యకర్తలు, వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి సర్వే చేసి, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని గుర్తించి ఆన్లైన్ చేయాలన్నారు. వ్యాధి తీవ్రతను బట్టి వారికి అవసరమైన పెద్దపెద్ద ఆసుపత్రులకు తరలించి ఉచితంగా వైద్యం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. వర్షాకాలం నేపథ్యంలో విష జ్వరాలు ప్రజల అవకాశం ఉందని ప్రజా ఆరోగ్యంపట్ల ఆరోగ్య సిబ్బంది నిర్లక్ష్యం వహించరాదన్నారు. అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవసరమైన వైద్యసేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో జీ. పార్వతి, పాచిపెంట గురువు నాయుడుపేట వైద్య అధికారులు, ఎం.వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

నాయుడు సేవలకు గుర్తింపు

విశాలాంధ్ర-చీపురుపల్లి: శ్రీ పైడిమాంబ యూత్ సొసైటీ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా మాతృభూమి సేవాసంఘం చీపురుపల్లి నియోజకవర్గం ఇంచార్జ్:- బూర్లె. పైడినాయుడు కి ఉత్తమ సేవకుడు అవార్డు: అతిధులు లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జి, సీఈవో సెట్విజ్ రాంగోపాల్ ఈశ్వర్ కౌశిక్ ఎస్ పి యూత్ అధ్యక్షురాలు ప్రవల్లిక చేతుల మీదుగా చీపురుపల్లి పరిసర ప్రాంతాల్లో మాతృభూమి సేవా సంఘం ద్వారా చేస్తున్న సేవలో గాను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కార్యదర్శి పాండ్రంకి సంతోష్ కుమార్ ఎన్ వి ఎన్ రక్త నిధి కేంద్రం మేనేజర్ తాడేపల్లి నాగేశ్వరరావు మాతృభూమి సేవా సంఘం కార్యదర్శి ఐ గోపాలరావు, హేండ్స్ సొసైటీ మనోజ్, గణ,సిరి తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అతిధులు బిశెట్టి బాబ్జి మాట్లాడుతూ జిల్లాలో 24 గంటలు ప్రజలకు స్వచ్ఛంద సేవలు అందిస్తున్న మాతృభూమి సేవాసంఘం చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఇటువంటి సన్మానం చేయడం ఆనందం అన్నారు.

నలుగురు సభ్యులతో శాలివాహన సంక్షేమ కమిటీ ఏర్పాటు

- ఏపి శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ పురుషోత్తం
- కలెక్టర్ నాగలక్ష్మిని కలసిన చైర్మన్

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలో నలుగురు సభ్యులతో కుమ్మరి, శాలివాహన సంక్షేమ కమిటీ ఏర్పాటైనట్లు ఆ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ మండేపూడి పురుషోత్తం వెల్లడించారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటయ్యే అధికారిక కమిటీలో అధికారులతో పాటు, గుర్ల మండలం కోటగండ్రేడుకు చెందిన ఉబ్బిశెట్టి అప్పలస్వామి, లక్కవరపు కోట మండలం రంగరాయ పురంకు చెందిన స్వయంబరకు కనకారావు, విజయనగరంలోని దాసన్న పేటకు చెందిన దొండిగల్లు పాపారావు, గజపతినగరం మండలం లోగిశ కు చెందిన అరటి లక్ష్మిలను సభ్యులుగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్.నాగలక్ష్మి నియమించినట్లు తెలిపారు. జిల్లా పర్యటనకు వచ్చిన ఏపి శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్.నాగలక్ష్మిని బుధవారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి శాలివాహన కార్పొరేషన్ ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. జిల్లాస్థాయి కుమ్మరి, శాలివాహన కమిటీని ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేదోడు పథకం కుండలు తయారుచేసే వారికి కూడా వర్తింప చేయాలని ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డికి కోరామని, త్వరలోనే కుమ్మరి వృత్తివారికి కూడా ఈ పథకం కింద రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించే అవకాశం వుందన్నారు. కవయిత్రి మొల్ల జయంతిని మార్చి 13వ తేదీన ప్రభుత్వ వేడుకగా నిర్వహించేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారని చెప్పారు. కవయిత్రి మొల్లపై తితిదే రూపొందించిన పుస్తకం త్వరలోనే విడుదల కానుందని వెల్లడించారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో మట్టితో చేసిన టీ కప్పులనే వినియోగించేలా ఆదేశాలు జారీచేశారని తెలిపారు. కార్పొరేషన్ చైర్మన్ వెంట జిల్లా బి.సి.సంక్షేమాధికారి యశోధనరావు, బి.సి.కార్పొరేషన్ ఇ.డి. జి.పెంటోజీ రావు కలెక్టర్‌ను కలిశారు. ...

నూతన పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-జామి : మండల కేంద్రమైన జామి మేజర్ పంచాయతీలో బుధవారం స్థానిక సర్పంచ్ చిప్పాడ లక్ష్మి ,ఉప సర్పంచ్ అల్లు పద్మ చేతులు మీదుగా కొత్తగా మంజూరు చేసిన పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జామి-1 సచివాలయంలో 18 పెన్షన్లు, జామి 2, 3 సచివాలయంలో 22 కొత్తగా మంజూరైన పెన్షన్‌లను పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీ దేవి, 13 వ వార్డ్ మెంబర్ అల్లు అవినాష్, పంచాయతీ గుమస్తా భారతి పాల్గొన్నారు.

జగన్ నియంత పాలనకు త్వరలోనే ముగింపు పలుకుతాం : కోళ్ల

అక్రమ అరెస్టులకు నిరసనగా సామూహిక రిలే నిరాహార దీక్ష

విశాలాంధ్ర-శృంగవరపుకోట: రాష్ట్రంలో జగన్ నియంత పాలనకు త్వరలోనే ముగింపు పలుకుతామని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్, పార్టీ నేతలు, కార్యకర్తలపై పోలీసుల దాడులకు నిరసనగా శృంగవరపుకోటలోని దారగంగమ్మ ఫంక్షన్ హాల్ వద్ద మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆధ్వర్యంలో బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా సామూహిక రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డిని, వైసీపీ నాయకులు రాష్ట్రములో చేస్తున్న నియంత పాలనపై తీవ్రంగా మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్ సంస్థలో ఎటువంటి అవినీతి చోటు చేసుకోలేదని, అయినప్పటికీ అక్రమ కేసుల్లో ఇరికించి జైల్లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుని పెట్టడాన్ని తప్పుపట్టారు. ఇది కేవలం జగన్మోహన్ రెడ్డి, వైకాపా మంత్రులు శునకానందం పొందడమే తప్పా ఇంకేం లేదన్నారు. పరిపాలన చేతకాని అసమర్ధ సైకోముఖ్యమంత్రి జగన్ రెడ్డికి చంద్రబాబునాయుడుపై కుట్ర పూరిత రాజకీయ కక్ష సాధింపు చర్యలో బాగంగా పెట్టిన కేసులు న్యాయవ్యవస్థ మొట్టికాయలు, తిట్లు చివాట్లు పెట్టడం ఖాయమన్నారు. అదేవిధంగా చంద్రబాబు నాయుడు అతి త్వరలో కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. రిలే నిరాహార దీక్షలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, సీనియర్ నాయకులు కనిశెట్టి ఈశ్వర రావు, ఐటీడిపి నియోజకవర్గ కార్యదర్శి అనకాపల్లి చెల్లయ్య, విశాఖ టీడీపీ పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి కాపుగంటి శ్రీనివాసు, మోపాడ చిన్నికృష్ణ, సరిసా సూరి అప్పారావు, జెడ్పీటీసీ అభ్యర్థి బీశెట్టి అరుణ, మాజీ ఎంపీటీసీ గొర్లె కన్నతల్లి, రాష్ట్ర టీడీపీ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షురాలు దాసరి లక్ష్మీ, క్లస్టర్ కోఆర్డినేటర్ మాకిరెడ్డి శ్రీలక్ష్మి, ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, మాజీ వైస్ ఎంపీపీ నానిగిరి రమణాజీ, ఎల్.కోట మండల పార్టీ అధ్యక్షులు చొక్కాకుల మల్లు నాయుడు, ప్రధాన కార్యదర్శి కొట్యాడ ఈశ్వరరావు, రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ (శ్రీను), కొత్తవలస మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎల్లపు సూరిబాబు, కొత్తవలస మండలం పార్టీ ప్రధాన కార్యదర్శి కనకాల శివ, టీడీపి రాష్ట్ర అయ్యారక సాధికార సమితి కన్వీనర్ బంగారు రమేష్, కొత్తవలస మండల తెలుగుయువత అధ్యక్షులు కర్రి చంద్రశేఖర్ రాజు (చిన్నా), గొర్లె ఉపేంద్ర కుమార్, క్లస్టర్ కోఆర్డినేటర్లు ఇందుకూరి శ్రీని వాస రాజు, పొట్నూరు వేంకట రత్నాజి, కరెడ్ల ఈశ్వరరావు, కాపుగంటి శ్రీనివాసు, కొట్యాడ రమణమూర్తి, కొల్లి వెంకట రమణమూర్తి, మాకిరెడ్డి శ్రీలక్ష్మి, విశాఖ టీడీపీ పార్లమెంటరీ బీసీ సెల్ వెలమ సాధికార సమితి కన్వీనర్ లాలం అర్జునరావు, టీడీపీ నాయకులు గొంప దుర్గా ఉమేష్, విశాఖ టీడీపీ పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శులు కొరుపోలు అప్పారావు, నక్కరాజు చినరాము, విశాఖ టీడీపీ పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి విరోతి శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ

విశాలాంధ్ర-నెల్లిమర్ల: రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని నెల్లిమర్ల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి కర్రోతు బంగార్రాజు అన్నారు. బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా నెల్లిమర్ల ఆంధ్రాబ్యాంకు సమీపంలో బుధవారం రిలే దీక్ష నిర్వహించారు. అలాగే సంతకాల సేకరణ చేపట్టారు .ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కక్షసాధింపులో భాగంగానే చంద్రబాబు నాయుడుని అరెస్టు చేశారని చెప్పారు. చంద్రబాబుకి బెయిల్ ఇచ్చేవరకూ ఆందోళనలు కొనసాగుతాయని చెప్పారు. కార్యక్రమంలో డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు, టిడిపి మహిళ జిల్లా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, నాయకులు మహంతి చిన్నంనాయుడు, పతివాడ తమ్మినాయుడు, లెంక అప్పలనాయుడు, గేదెల రాజారావు, సిపిఐ నాయకులు మొయిద పాపారావు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి వైఎస్ఆర్ భీమా అందజేత

విశాలాంధ్ర-జామి: మండలంలోని భీమసింగి పంచాయతీ పరిధిలోని చిల్ల పాలెంలో ఎంబ్రెడ్డి పోతురాజు అనే వ్యక్తి కిడ్నీ సంభందిత వ్యాధితో మరణించాడు. దీంతో అతని కుటుంబానికి డా. వైఎస్ఆర్ భీమా వర్తించింది. ఈమేరకు బుధవారం భీమసింగి సచివాలయ కన్వీనర్ మజ్జి హరికృష్ణ ఆధ్వర్యంలో సచివాలయ వేల్ఫేర్ అసిస్టెంట్ రామారావు, స్థానిక వైసీపీ నేత జొన్నాడ సత్యంనాయుడు తదితరులు మృతుని భార్య తోటమ్మకు రూ.10 వేలు నగదును ముందస్తుగా అందజేసారు.

జగనన్న ఆరోగ్య సురక్షను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.బగాది జగన్నాథ రావు అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిక్షణా కార్యక్రమాలలో పార్వతీపురం మండలం పెదబొండపల్లి, పార్వతీపురం మునిసిపల్ పరిధిలో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేద ప్రజలందరికీ ఆరోగ్య భరోసా దక్కుతుందని చెప్పారు. 105 రకాల మందులు, 14 రకాల డయాగ్నస్టిక్స్ ఉంటాయని ఆయన చెప్పారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల ఆరోగ్య అవసరాలను గుర్తించడం, అవసరమైన వారికి గ్రామాల్లోనే ఆరోగ్య శిబిరాలు నిర్వహించి వైద్యం అందించడం, పెద్ద ఆస్పత్రులకు సిఫారుసు చేయడం లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని రూపకల్పన చేశారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లు వారి పరిధిలోని అన్ని కుటుంబాలను సందర్శిస్తారు తెలిపారు. ఇంట్లో ఆరోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించి ఎఎన్ ఎంలు, క్లస్టర్ హెల్త్ ఆఫీసర్లకు సమాచారం ఇస్తారని చెప్పారు. ఎఎన్ ఎంలు, సీహెచ్‌వోలు ఇంటింటికీ వెళ్లి, అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహిస్తారని వెల్లడించారు. గ్రామాల్లో, వార్డుల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తారని చెప్పారు. ఈ శిబిరాలు జరిగే సమయానికి అందరి ఆరోగ్య నివేదికలను ఏఎన్ ఎంలు, సీహెచ్‌వోలు సిద్ధం చేయాలని ఆయన తెలిపారు. వైద్య శిబిరాలకు స్పెషలిస్టు డాక్టర్లు ఇద్దరు, ఆ మండలంలోని పీహెచ్‌సీ డాక్టర్లు ఇద్దరు మొత్తం నలుగురు హాజరు అవుతారని, రోగులకు అక్కడికక్కడే శిబిరంలో చికిత్స అందజేస్తారని అన్నారు. ఆరోగ్య సలహాలు సూచనలు ఇస్తారని చెప్పారు. అవసరమైన వారికి పెద్ద ఆస్పత్రుల్లో చికిత్స కోసం సిఫారుసు చేస్తారని వెల్లడించారు.నెల రోజులపాటు ప్రతి రోజూ వైద్య శిబిరాలు జరుగుతాయన్నారు. ఇంటింటికి వాలంటీర్ల సందర్శన ఈ నెల 15 వ తేదీ నుంచి మొదలు అవుతుందని ఆయన చెప్పారు. ఏఎన్ఎంల సందర్శన ఈ నెల 16న ప్రారంభంకావాలన్నారు.ఈ సమావేశంలో మునిసిపల్ కమీషనర్ జె రామ అప్పల నాయుడు, వైద్య అధికారులు పాల్గొన్నారు.

17వ తేదీన అవుట్సోర్సింగ్ ఉద్యోగుల జిల్లా స్థాయి మహాజనసభ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జిల్లాలోని అన్ని శాఖల అవుట్సోర్సింగ్ ఉద్యోగుల జిల్లా స్థాయి మహాజనసభ ఈనెల 17వ తేదీన రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ భవనం, ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా జరగనున్నదని జిల్లా కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ జిల్లా చైర్మన్ గండి పిల్లి మహేంద్ర బాబు. తెలిపారు అన్ని జిల్లాల్లో అవుట్సోర్సింగ్ ఉద్యోగులను ఐక్యం చేసి సంస్థాగతంగా రాష్ట్ర స్థాయిలో ఉన్న కాంటాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీని బలోపేతం చేసేందుకు జిల్లాలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల మహాజన సభ ఏర్పాటు చేసినట్లు మహేంద్ర బాబు పేర్కొన్నారు. సభలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై ఎలా ముందుకు వెళ్లాలన్న విధివిధానాలపై భవిష్యత్ కార్యాచరణ ప్రకటించనున్నట్లు తెలియజేశారు. ఈ మహాజన సభకు ఏపీజేఏసీ అమరావతి కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ కే సుమన్, ఉద్యాన శాఖ అవుట్ సోర్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ చైర్మన్ దూసి బానూజిరావు తదితరులు ముఖ్య అతిధులుగా హాజరవుతారని తెలుపుతూ, జిల్లాలోని అన్ని శాఖల్లో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొనాలన్నారు

వినూత్నంగా ఆర్ట్ ఆఫ్ ప్రెజెంటేషన్

విశాలాంధ్ర - విజయనగరం : మారుతున్న కాలానుగుణంగా విద్యార్థులు ఆలోచన విధానాలు మారాలి అన్న ఉద్దేశ్యం తో రోటరీ క్లబ్ విజయనగరం సెంట్రల్ నిర్వహించిన ఆర్ట్ ఆఫ్ ప్రెసెంటేషన్ వినూత్న కార్యక్రమం లో వివిధ కళాశాల విద్యార్థులు 100 మంది పాల్గొన్నారు అని శంకర్ రెడ్డి బలభద్రుని అశోక్ లు పేర్కొన్నారు ఒక టాపిక్ ని అందరికి అర్థం అయ్యే విధంగా పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా చూపగలిగేది ఆర్ట్ ఆఫ్ ప్రెసెంటేషన్ అని ఇటువంటి వినూత్న కార్యక్రమం రోటరీ క్లబ్ విజయనగరం సెంట్రల్ అద్వర్యం లో నిర్వహించటం మంచి శుభ పరిణామమని అధ్యక్షుడు రాజేష్ కార్యదర్శి అశోక్ సోడానీ లు పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో అబ్దుల్ కుడోస్ అశోక్ మాలు తదితరులు పాల్గొన్నారు.

సిఎం టూర్ ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర - విజయనగరం : ఈ నెల15వ రాష్ట్ర ముఖ్యమంత్రి శ వైయస్ జగన్మోహన్ రెడ్డి విజయనగరం జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న నేపథ్యంలో హెలిపాడ్, ప్రభుత్వ మెడికల్ కళాశాల వద్ద ఏర్పాట్లను. డిప్యూటీ స్పీకర్ కోల గట్ల వీరభద్ర స్వామి, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను) బుధవారం పరిశీలించారు. అధికారులకు తగు సూచనలు చేశారు.

నిరాహార దీక్షను భగ్నం చేసిన పోలీసులు

విశాలాంధ్ర - గజపతినగరం : గజపతినగరం లో టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కరణం శివరామ కృష్ణ రిలే నిరాహార దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు శాంతియుతంగా చేపడుతున్న రిలే నిరాహార దీక్షను పోలీసులు బుధవారం భగ్నం చేశారు. పోలీ సులకు టిడిపి నాయకులకు స్వల్ప ఘర్షణలు చోటు చేసుకున్నాయి. దీంతో శివరామకృష్ణను ఆంధ్ర పోలీస్ స్టేషన్కు తరలించారు

సామాజిక పింఛన్‌లు పంపిణీ

విశాలాంధ్ర - పాలకొండ : నగర పంచాయతీ పరిధి, 13,15,16 వార్డుల్లో అర్హులైన నిరుపేదలకు సామాజిక పింఛన్‌ల పంపిణీ కార్యక్రమం బుధవారం ఆయా సచివాలయాల వద్ద పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఆ వార్డుల కౌన్సిలర్‌లు బాసూరు కాంతారావు, తుమ్మగుంట అనూషాశంకర్, కడగల అనురాధ రవణ ల చేతులు మీదుగా లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హతే కొలమానంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని, అందులో భాగంగా సామాజిక పింఛన్‌లు పంపిణీ ఈ మూడు వార్డుల పరిధిలో సుమారు 52 మందికి అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎస్. రమణ, జల్లు నారాయణరావు పాల్గొన్నారు.

అవ్వా తాతకు అండగా జగనన్న ప్రభుత్వం

నూతన పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : అవ్వ తాతలకు, అక్క చెల్లమ్మలకు ప్రభుత్వం అండగా ఉంటుం దని ఎమ్మెల్యే జోగా రావు అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో మున్సిపల్ కమిషనర్ జే రామ అప్పలనాయుడు ఆధ్వర్యంలో 312 కొత్త పింఛన్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జవసత్వాలు కోల్పోయి ప్రభుత్వం పైన ఆధారపడుతూ జీవనం కొనసాగించాలనే ఆశతో ఎదురు చూస్తున్న మీ అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే తెలుపుతూ మీ అందరికీ కష్టసుఖాలలో చేదోడువాదులుగా ఉండాలని మీకు ఆర్థికంగా భరోసాని కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మీ అందరికీ నూతన పింఛన్లు మంజూరు చేయడం గొప్ప విషయమని ఎందుకంటే ఇందులో ఎంతో మంది తమ జీవనం భారంగా సాగే పరిస్థితుల్లో ఉన్నారు అని, 99 మంది అక్కా చెల్లెమ్మలు తమ భర్తలను కోల్పోయి ఇంటికి సంపాదించే కుటుంబ పెద్ద దిక్కు లేక కుటుంబాన్ని పోషించే భారం తమ మీద వేసుకుని ఎంతో ఇబ్బంది పడుతున్న వారికి నేడు అండగా నిలిచారన్నారు.మీ అందరూ కూడా మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి మద్దతుగా నిలిచి మీ ఆశీర్వాదములు అందచేసి రానున్న ఎన్నికల్లో మళ్లీ సీఎం గా గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి వైస్ చైర్మన్ యిందుపూరు గుణేశ్వర రావు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, కమీసనర్ జే. రామ అప్పల నాయుడు, వివిధ వార్డుల కౌన్సిలర్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

సీతం అధ్యాపకుడు ఎస్.ప్రశాంత్‌కు లెఫ్టినెంట్ హోదా

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన అధ్యాపకుడు ఎస్.ప్రశాంత్,28 టి.ఆర్.ఎన్.సి. సి.విశాఖపట్నం తరపున, ఎన్.సి. సి ఆఫీసర్ ట్రెనింగ్ అకాడమీ, కాంప్టి, మధ్యప్రదేశ్ లోమూడు నెలల పాటు శిక్షణను పూర్తిచేసుకుని లెఫ్టినెంట్ హోదాను సాధించినందుకు కళాశాల యాజమాన్యం సత్కరించింది. ఈ సందర్భంగా లెఫ్టినెంట్ హోదా సాధించి నందుకు తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్య క్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి. శశిభూషణరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామ మూర్తి, లెఫ్టినెంట్ మజ్జి.వరలక్ష్మి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ దామోదర్ నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్ వెంకటలక్ష్మి, సిఎస్ఓ సత్యనారాయణ పాల్గొన్నారు.

వరిపంటలలో వచ్చేతెగుళ్లను పరిశీలించిన ఏఓ అవినాశ్

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని రైతులు వరిపంటలో వచ్చే పలుతెగుళ్లపై రైతాంగం అప్రమత్తంగా ఉండి తగు చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎస్. అవినాశ్ కోరారు.బుదవారం ఆయన పలు గ్రామాల్లోకి వెళ్లి రైతుల వరిపంటను పరిశీలించారు. అగ్గి తెగులు వరి ఆకుల పైన మొక్కయొక్క కణుపుల పైన మరియు వరి వెన్ను పైన వస్తుందన్నారు. అగ్గి తెగులు నారు మడిలోవస్తే నారు మడి పూర్తిగా ఎండిపోతుందన్నారు. ఈ తెగులు నత్రజని ఎక్కువగా వేయడం వలన కూడా వస్తుందన్నారు. కావున రసాయన పద్ధతిలో ట్రైసైక్లోజోల్ ఆరుగ్రాములను'లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. పాము పొడ తెగులుగూర్చి చెబుతూ ఈతెగులు వలన కాండంపై ఉన్న ఆకులమీద చిన్న గోధుమ రంగు మచ్చలు ఏర్పడి అవి క్రమేపీ పెద్దవి అయ్యి పాము పొడ వంటి మచ్చలుగా మారతాయన్నారు. ఈమచ్చలు ఒక క్రమ పద్దతిలోఉండవని, మచ్చల చుట్టూ గోధుమవర్ణం ఉండి మధ్యలో బూడిద రంగులోఉంటుందన్నారు. ఈతెగులు లక్షణాలు కనిపించినప్పుడు ప్రోపికొనజోల్ ఒక మిల్లీ లీటరు లేదా హెక్సాకొనజోల్ రెండు మిల్లీ లీటర్లను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారుగోధుమ రంగు మచ్చ తెగులు గూర్చి చెబుతూఆకుల పైన అండాకారపు గోధుమరంగు మచ్చలు ఏర్పడి మధ్యభాగంలో బూడిద రంగులో లేక తెల్లని రంగులో కనపడునని చెప్పారు. ఈతెగులును మూడు దశలలో చూడవచ్చునని,మొదటి దశలో మొలక రాక ముందు మొలకెత్తవలసిన విత్తనాలు నెలపైకి రాకముందే కుల్లి చనిపోతాయన్నారు. రెండో దశలో మొలక మీద గుండ్రని గోధుమ రంగు మచ్చలు ఏర్పడి నువ్వుగింజఆకారంలో ఉండి తెల్లని మచ్చలు కనపడతాయన్నారు. మూడో దశలో తెగులు వెన్నుకు సంక్రమించడం వలన తీవ్రత కనపడుతుందన్నారు.

మానవతా సంఘీభావం తెలిపిన జనసేన

విశాలాంధ్ర - బెలగాం : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు అరెస్టుకు నిరసనగా పార్వతీపురం తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, ఇంచార్జ్ బోనెల విజయ్ చంద్ర ఆధ్వర్యంలో బుధవారం శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారిని అరెస్ట్ చేసి గరుగుబిల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న పార్వతీపురం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు చందక అనీల్, రెడ్డి కరుణ, బంటు శిరీష్, మనేపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ శాంతియుత నిరసన అనేది రాజ్యాంగం మనకి కల్పించిన హక్కు, ఆ హక్కును కూడా ఈ సైకో ప్రభుత్వం అడ్డుపడటం అనేది ముమ్మాటికీ మానవ హక్కులను భంగం కలిగించడమేనని, ఈ వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు తప్పకుండా బుద్ధి చెప్తారని అన్నారు. అలాగే తెలుగుదేశం సీనియర్ నాయకులు బార్నాల సీతారాం, గొట్టాపు వెంకట నాయుడు, కోల బాబు తదితరులను కుడా అరెస్టు చేసి గరుగుబిల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

నూతన పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర - కురుపాం : వైఎస్ఆర్ పెన్షన్ కానుక పేద వృద్ధులు, వితంతువులకు, వికలాంగులు, అండగా ఉంట వారికి ఆర్థికంగా భరోసానిస్తూ ఆదుకుంటుందని సర్పంచ్ ఆరిక గోపాల్ అన్నారు. బుధవారం మండలంలో గుమ్మ సచివాలయ పరిధిలో కొత్తగా మంజూరైన పింఛన్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అతను హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి ఆరు నెలలకు ఒకసారి కొత్తగా పెన్షన్లను మంజూరు చేస్తూ పేద వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఆదుకుంటున్న వారికి ఆర్థికంగా భరోసాను కల్పిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డినని అన్నారు.

15న జగనన్న సురక్ష పై అవగాహన సదస్సు

ఎంపిడిఓ శివరామప్ప

విశాలాంధ్ర - కురుపాం : ఈనెల 15వ తేదీన మండల పరిషత్ కార్యాలయం లో 11 గంటలకు జగనన్న సురక్ష పై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వివి శివరామప్ప తెటలిపారు. బుధవారం ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఎంపీటీసీలు, సర్పంచులు, జడ్పిటిసి, మండల కో ఆప్షన్, జడ్పీ కో ఆప్షన్, వైద్య అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు మండల ప్రత్యేక అధికారి అయినటువంటి డిపిఓ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కావున ప్రతి ఒక్క పంచాయతీ కార్యదర్శి తన పరిధిలో గల సర్పంచులు, ఎంపిటిసి లకు సమాచారం తెలియజేసి సకాలంలో హాజరైనట్లు చూడాలని అన్నారు.

విధులు సక్రమంగా నిర్వహించాలి

విశాలాంధ్ర - బొబ్బిలి : ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల అంగన్వాడీ కార్య కర్తలు ఆయాల సూపర్వైజర్లు పోషన్ మహా కార్యక్రమాన్ని కల్లులకు చిన్నారులకు అవగాహన కల్పించాలని విధులు సక్రమంగా నిర్వర్తించాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని జాగాన విజయలక్ష్మి పిలుపునిచ్చారు. మంగళవారం ఐసిడిఎస్ కార్యాలయంలో ప్రాజెక్ట్ లెవెల్ పోషన్ మహా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు పరిధిలో గల కార్యకర్తలు ఆయాలు చిరుధాన్యాలతో వంటల ప్రదర్శన. పోషణ మహా పై అవగాహన ర్యాలీ విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమం నకు ఎంపీడీఓ శ్రీనివాష్,.గొల్లపల్లి అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు. మోహన్. ఆయుష్ డాక్టర్ ప్రసకుమార్. 7 సెక్టార్ సూపర్ వైజర్స్.212 మంది అంగన్వాడీ టీచర్స్. తల్లులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆర్.ఎస్ పేటలో కొత్త పింఛన్లు పంపిణీ చేసిన సర్పంచులు

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని రామస్వామిపేటలో ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన పింఛన్లను గ్రామ సర్పంచ్ వడ్లమాని శర్మ, పెదకృష్ణ రాజపురం సర్పంచ్, మండల వైసీపీ అధ్యక్షులు ముమ్ములూరి జగ్గిబాబు బుధవారం పంపిణీ చేసారు.ఈ సందర్భంగా జగ్గిబాబు మాట్లాడుతూ ఏ ఒక్క అర్హుడిని విడిచిపెట్టకుండా రాజకీయాలకు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్న ఘనత సీఎం జగన్ కే దక్కుతుందన్నారు. ఎటువంటి రాజకీయ ప్రమేయం లేకుండా పథకాలు అందిస్తున్న సీఎం జగన్ కు మనమంతా అండగా నిలిచి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సోషల్ మీడియా ప్రతినిధి కిలపర్తి మురళి,వైసీపీ నాయకులు వెంకటరావు, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

జగన్ పాలనలో విధ్వంసం, అల్లకల్లోలమే : తెదేపా జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున

విశాలాంధ్ర - చీపురుపల్లి : కక్షపూరిత, ఫ్యాక్షన్ మనస్తత్వం ఉన్న వ్యక్తి రాష్ట్రంలో పరిపాలన సాగిస్తున్నాడని.. ఎవరూ తనను ప్రశ్నించరాదన్నది ఆయన భావనని విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. నాలుగున్నరేళ్ల వైకాపా పాలనలో జగన్ చేసిన అభివృద్ధి ఏమైనా ఉందంటే.. విధ్వంసం, అల్లకల్లోలమేనని విమర్శించారు. తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా.. 'బాబుతో నేను' కార్యక్రమంలో భాగంగా చీపురుపల్లి మండల పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి జగన్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. చంద్రబాబునాయుడుపై అక్ర మంగా కేసు పెట్టారని తెలిపారు. 2021 డిసెంబరులో పెట్టిన కేసుకు సంబంధించి అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఒక్కసారైనా ఆయనను ఎందుకు పిలవలేదు, ఎందుకు విచారణ చేయలేదన్నారు. జగన్ మోహన్‌రెడ్డికి బుద్ధి పుట్టిందనే ఇప్పుడు పిలుస్తారా? అక్రమంగా కేసులు పెడతారా? అని ప్రశ్నించారు. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో చంద్రబాబు నిప్పులా పరిపాలించారని, తన జీవితాన్ని రాష్ట్ర అభివృద్ధి కోసం త్యాగం చేశారని గుర్తు చేశారు. అటువంటి వ్యక్తికి ఇలాంటి పరిస్థితి రావడం దురదృష్టకరమన్నారు. తమ అధినేత విడుదలయ్యే వరకూ టీడీపీ నాయకులు, కార్యకర్తలు గట్టిగా పోరాడతామని స్పష్టం చేశారు.

నిరసన తెలిపే హక్కు కూడా లేదా? : రాష్ట్రంలో ఎటువంటి రాజకీయ సంస్కృతిని వైకాపా తీసుకురావాలనుకుంటోందని నాగార్జున ప్రశ్నించారు. శాంతియుతంగా బంద్ చేసుకునే, నిరాహార దీక్ష చేపట్టే హక్కు కూడా లేదా? అని ఆందోళన వ్యక్తం చేశారు. నిరాహార దీక్షలు ప్రైవేట్ సంస్థల్లో నిర్వహించుకోవాలనడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. "ఇవన్నీ గొంతు నొక్కడానికి చేసే ప్రయత్నాలా? చంద్రబాబును ప్రజల హృదయాల్లో నుంచి తీసేయలేరు. జగన్‌కు టైం దగ్గర పడింది. ఆరు నెలల్లో గద్దె దిగడం ఖాయ"మంటూ హెచ్చరించారు. చంద్రబాబు తమకు దైవంతో సమానమన్నారు. అటువంటి వ్యక్తికి కష్టం వస్తే తాము భావోద్వేగానికి గురవ్వడం సహజమన్నారు. "ఇలాంటి పరిస్థితుల్లో స్వీట్లు, కేకులు పంచుతారా? ఆ సంస్కృతిని చీపురుపల్లికి తీసుకొచ్చి, బాణసంచా కాల్చుతారా? తెదేపా వారు భావోద్వేగంలో రోడ్డు మీదకు వచ్చి ఏదైనా చేస్తే ఎవరు బాధ్యత వహిస్తారు? అటువంటి సంస్కృతిని వీడండని నాగార్జున సూచించారు. తమ అధినేత చంద్రబాబు మీద ఒక కేసు తర్వాత మరో కేసు పెట్టి, బయటకు రానీయకుండా చేసి, పార్టీని బలహీనపర్చి, ఎన్నికలకు వెళ్దామని జగన్ అనుకుంటున్నారని నాగార్జున అనుమానం వ్యక్తం చేశారు. రిలే నిరాహార దీక్షల్లో తెదేపా నాయకులు రౌతు కామునాయుడు, దన్నాన రామచంద్రుడు, దన్నాన సూరప్పనాయుడు, శనపతి శ్రీనివాసరావు, పనస మణికంఠ, ఆరతి సాహు, సబ్బి సోనియా, గడే సన్యాసప్పలనాయుడు, రేగిడి వాసు, లెంక లక్ష్మణరావు, దుగ్గు రామకృష్ణ, రేవళ్ల మల్లేశ్వర రావు, రౌతు కనకరాజు, శనపతి శంకరరావు, బాణాన పకీరునాయుడు, శనపతి శ్రీను, లెంక చిన్నారావు, బెవర అన్నాజీరావు, కెంబూరి మహేశ్వరరావు, రౌతు ఆనందరావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు పైల బలరాం, సారేపాక సురేష్ బాబు, తాడ్డే సన్యాసి నాయుడు, కెంగువ ధనుంజయ్, మండల చంటి,రౌతు నారాయణ రావు, గవిడి నాగరాజు, మీసాల కాశీ,పిన్నింటి సన్యాసి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు తప్పనిసరి

విశాలాంధ్ర - చీపురుపల్లి : వినాయక చవితి సందర్భంగా గ్రామాలలో ఏర్పాటు చేయు ప్రతీ వినాయక విగ్రహం కి సంబంధించి సదరు సంబంధిత కమిటీ సభ్యులు ముందుగ పోలీస్ వారి వద్ద నుండి మైక్ పరిమిషన్ తీసుకోవాలని తెలియ పరచడమైనది... గ్రామాలలో ప్రవేటు స్థలాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని రహదారులపై అడ్డంగా ఏర్పాటు చేయరాదనీ, కమిటీ సభ్యులు తప్పని సరిగా విగ్రహాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పూర్తి స్థాయి బాధ్యత వహిస్తూ... పోలీస్ వారు విగ్రహం వద్ద అనుమతి పత్రాలను అడిగిన క్రమంలో చూపించాలని తెలియజేస్తున్నాం....కమిటీ సభ్యులు నవరాత్రులు పూర్తి అయినంత వరకు ఎలాంటి అవాంచనీయ సంఘటను జరగకుండా హామీ ఇస్తూ బాధ్యత వహిస్తామని డిక్లరేషన్ ఇవ్వాలని తెలియజేయడమైనది....నిమజ్జనం సమయంలో ఎటువంటి అల్లర్లు అవాంచనీయ సంఘటనలు జరిగినా కమిటీ సభ్యులే బాధ్యత వహించాల్సి ఉంటుంది.... గ్రామాలలో ఏర్పాటు చేయు ప్రతీ చిన్న పెద్ద వినాయక విగ్రహానికి సంబంధించిన పూర్తి స్తాయి వివరాలు అనగా విగ్రహం ఎత్తు, పరిమిషన్ పత్రాలు, కమిటీ సభ్యులు ఫోన్ నెంబర్ లతో కూడిన వివరాలు, ఎన్ని రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు, నిమ్మజ్జణం చేయునది ఏ రోజు తదితర పూర్తి స్థాయి సమాచారన్ని స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద దరఖాస్తు రూపంలో తెలియజేయాలని అదేవిదంగా సదరు సమాచారన్ని సంబంధిత గ్రామ సచివాలయ మహిళా పోలీస్ వారికి దత్తత గ్రామ పోలీస్ కానిస్టేబుల్ / హెడ్ కానిస్టేబుల్ వారికి తెలియజేయాలని కోరడమైనది.....ఈ ఉత్తర్వులు పై ఎలాంటి సందేహం ఉన్న సమాచారం కోసం కానీ స్థానిక యస్.ఐ ఫోన్ నెంబర్ 9121109464 కు రైటర్ వెంకటరమణ గారి ఫోన్ నెంబర్ 9441712616 కు సంప్రదించవచ్చునని తెలియజేయడమైనది...

వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - బెలగాం : గ్రామీణ స్థాయిలో అందజేస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు అన్నారు. సీతానగరం మండలం చినభోగిల గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంను బుధవారం సాయంత్రం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులో నమోదు చేసిన రోగుల ఆరోగ్య తనిఖీ వివరాలు పరిశీలించారు. ఎంతమందికి రోగ నిర్ధారణ పరీక్షలు చేశారు, గర్భిణీలు, బాలింతలు, ఐదేళ్ళ లోపు పిల్లలు ఎంతమంది ఉన్నారు, ఎంతమందికి ఆరోగ్య తనిఖీలు చేపట్టారు. అదేవిధంగా మంచం పద్ద రోగులు ఎంత మంది ఉన్నారు, వారి అనారోగ్య సమస్యలు తదితర అంశాలపై వైద్య సిబ్బందిని ఆరా తీశారు. వైద్య శిబిరం వద్ద మందులను, పరికరాలను తనిఖీ చేశారు. మిషన్ ఇంద్ర ధనుష్ కార్యక్రమం ప్రస్తుతం జరుగుతున్న నేపథ్యంలో డాక్టర్ జగన్మోహనరావు గ్రామంలో చిన్నారుల గృహ సందర్శనలు చేసి వ్యాది నిరోధక టీకా సకాలంలో వేసినదీ, లేనిదే టీకా కార్డులో పరిశీలించారు. అనంతరం అక్కడ పక్షవాతం బారిన పడ్డ వృద్ధుని గృహ సందర్శన చేసి ఆరోగ్య పర్యవేక్షణ చేశారు. ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం గ్రామంలో నిర్వహించే ముందు రోజు ప్రజలందరికీ తెలియజేయాలని, తద్వారా ప్రజలు పూర్తి స్థాయిలో వైద్య సేవలు సద్వినియోగం చేసుకోగలరని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఉషారాణి, సూపర్ వైజర్ జయగౌడ్, వైద్య సిబ్బంది విజయ, నవీన్, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

15న ఇంజనీర్స్ డే

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించకుని సెప్టెంబరు 15వ తేదీన ఇంజినీర్స్ డే ను పంచాయతీరాజ్ ఇంజినీర్స్ ఫోరం నిర్వ హిస్తుంది. ఇంజినీర్స్ డే సందర్భంగా ఉదయం 8 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో గల పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ కార్యాలయం వద్ద రక్తదాన శిబిరం నిర్వ హిస్తున్నారు. ఈ శిబిరాన్ని శాసన సభ్యులు అలజంగి జోగారావు ప్రారంభిస్తారని ఫోరం ప్రతినిధులు బి. లక్ష్మణ రావు, రత్నాకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ కార్యాలయం వద్ద నెలకొల్పిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఉదయం 9.30 గంటలకు ఆవిష్కరిస్తారని చెప్పారు. కార్యక్రమంలో ఇంజనీరింగు అధికారులు పాల్గొంటారని, అన్ని శాఖల ఇంజినీర్లు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

15న ఎంప్లాయి గ్రీవెన్స్ డే

ఉదయం గం.10 నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో

విశాలాంధ్ర - పార్వతీపురం : ఎంప్లాయి గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉదయం 10 నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని, ఉద్యోగులు వ్యక్తిగత ఫిర్యాదులతో సహా ఏ రకమైన ఫిర్యాదులనైనా సమర్పించవచ్చుని, ఫిర్యాదులు జగనన్నకు చెబుదాం పోర్టల్లో ప్రత్యేక ఐడిలతో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.

చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టని వ్యతిరేకిస్తూ దీక్ష

విశాలాంధ్ర - మక్కువ : మన్యం జిల్లా పార్వతీపురం మక్కువ మండలంలో ఏ వెంకంపేట గ్రామంలో గురువారం నాడుటిడిపి మాజీ అధ్యక్షులు పెంట తిరపతి నాయుడు ఆధ్వర్యంలో నిరాహార దీక్ష. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ని వ్యతిరేఖిస్తూ.. మక్కువ మండలంలోని వెంకంపేట గ్రామంలో నిర్వహించే నిరాహారదీక్షను విజయవంతం చేయాలని కోన, గోపాలపురం గ్రామాల్లో ప్రచారం చేయడం జరిగింది. మండలంలో ముఖ్య నాయకులతో పాటు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని సమాచరం ఇవ్వడం జరిగింది. అలాగే గ్రామంలోజగన్మోన్‌రెడ్డికి వ్యతిరేఖంగా నినాదాలు చేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ సర్పంచి బొత్స మహాలక్ష్మి, కోన మాజీ ఎంపీటీసీ దాకేటి నిర్మళ, శంబర ఎంపీటీసీ తీళ్ల పోలినాయుడు, చౌక్కాపు బుచ్చినాయుడు తదితరులు పాల్గున్నారు.పెంట తిరుపతిరావు, టీడీపీ మాజీ అధ్యక్షులు, తెలియపరిచారు.

అజోల్ల వరిపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర - పాచిపెంట : అజోల్ల వరి పొలంలో నాటిన వెంటనే చల్లుకున్నట్లయితే యూరియా తయారీ కేంద్రంలో పనిచేస్తుందని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు .కర్రీవలస వరి పంట పొలాలలో సిఆర్పి బాలకృష్ణ ఆధ్వర్యంలో రైతులకు అజల్లాను పంపిణీ చేసే కార్యక్రమంలో మాట్లాడుతూ అజోల్ల నత్రజనిని స్థిరీకరించి వరి యొక్క వేరు వ్యవస్థ దగ్గర అందుబాటులోనికి తీసుకు రావడమే కాకుండా భూమి మొత్తాన్ని కప్పి ఉంచడం వలన కలుపు పెరగకుండా చేస్తుంది ఐదు కిలో ల అజల్లాను ఒక ఎకరా పొలంలో చల్లుకుని నీరు పెట్టినట్లయితే దానిలో పది కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ చల్లుకుంటే 15 రోజుల్లో పొలం అంతా ఆక్రమించి పంటకు కావలసిన నత్రజని అందిస్తుంది ఈ అజొల్లాను బెల్లం తో కలిపి పశువులకు ఆహారంగా ఇస్తే పాలు శాతం మరియు పాలలో వెన్న శాతం పెరుగుతుంది అని తెలిపారు ప్రకృతి సేద్యంలో ఘన ద్రవ జీవామృతాలతో పాటుగా అజొల్లాను తప్పనిసరిగా వినియోగించాలని కలుపు నివారణకు ఇది ఒక చక్కటి మార్గమని తెలిపారు అనంతరం ఐ సి ఆర్ పి విజయ్ మరియు సురేష్ లు రైతులకు ఉచితంగా జిగురు అట్టలు లు పంపిణీ చేసి పక్షి స్తావరాలను ఏర్పాటు చేశారు ప్రస్తుతం వరుసగా కురుస్తున్న జల్లులకు ఆకు చుట్టు పురుగు ఆశించిందని దీని నివారణకు దశ పత్ర కషాయం ఎకరానికి ఆరు లీటర్లు పిచికారి చేస్తే అతి తక్కువ ఖర్చుతో నివారించుకోవచ్చని సూచించారు ఈ కార్యక్రమంలో విఏఏ మోహన్ కృష్ణ ఐసిఆర్ పి.కుమార్ మరియు రైతుల పాల్గొన్నారు.

గాయత్రీ హాస్పిటల్లో కాక్టర్ ఇంప్లాంట్ శస్త్ర చికిత్సలు ప్రారంభం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : గాయత్రీ హాస్పిటల్లో కాక్టర్ ఇంప్లాంట్ శస్త్ర చికిత్సలు ప్రారంభించిన జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొట్ట మొదటి సారిగా గాయత్రి హాస్పిటల్ లో కాక్టర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్స నిర్వహించిన డాక్టర్ టి.కృష్ణకిషోర్, డాక్టర్ జి.బి.వెంకట్, డాక్టర్ సునీల్, డాక్టర్ మనోహర్ , మత్తు వైద్య నిపుణులు డాక్టర్ ధర్మ నాయుడు లను అభినందించారు. దాదాపు 8 లక్షలు విలువ చేసే ఆపరేషన్ లను ఉచితంగా ఆరోగ్య శ్రీ లో చేయించుకునే అవకాశాన్ని విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. పుట్టుకతో వచ్చే చెవిటి మూగ పిల్లలకు, సంప్రదాయ వినికిడి మిషన్ తో ప్రయోజనం పొందలేని పిల్లలకు ఈ కాక్టర్ ఇంప్లాంట్ శస్త్రచిత్స ద్వారా వినికిడితో పాటు స్పష్టంగా మాట్లాడే అవకాశం కూడా కలుగుతుందని చీఫ్ మెంటర్ సర్జన్ డాక్టర్ కృష్ణ కిషోర్ తెలిపారు. సంవత్సరంలోపు పిల్లలకు ఇద్దరికి గాయత్రి హాస్పిటల్ లో శస్త్రికిత్స చేయడం జరిగింది. వీరికి నెల రోజుల తరువాత ఇంప్లాంట్ స్విచ్ ఆన్ చేయడం జరుగుంతుందని ఒక సంవత్సరం పాటు ఆడియో వెర్బల్ తెరఫీ ద్వారా అందరి పిల్లలు స్కూల్ కె వెళ్లే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న చెవి ముక్కు గొంతు సర్జన్ డాక్టర్ జి బి వెంకటేష్ మాట్లాడుతూ వినికిడి లోపం ఎంత తక్కువ వయసు గుర్తిస్తే అంత ప్రయోజనం ఉంటుందని, దీనికి తల్లి దండ్రులు, కుటుంబ సభ్యులకు అవగాహన అవసరం వుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వంశీ పావని పాల్గొన్నారు.